# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం 26 జనవరి 2024 | పేజీలు 12




## ఓటు వజ్రాయుధం లాంటిది

జిల్లా ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులు, సిబ్బందిచేత " ఓటర్ల ప్రతిజ్ఞ" చేయించారు. ప్రతిజ్ఞ సారాంశం..."భారత పౌరులమయిన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని.. మతం, జాతి, కులం, వర్గ, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాం" అని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, ఎ.హనుమంతు, కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, పలువురు సి.ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

వైయస్సార్ ఆసరా కాదు..

## జగన్ టోకరా

- సీఎం జగన్ మహిళా ద్రోహి.. సొంత చెల్లి కి ఆస్తిలో భాగం ఇవ్వని ద్రోహి
- పెళ్లి కానుక రద్దు.. కఠిన నిబంధనలు
- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆరోపణ



**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆసరా పేరుతో ఉరవకొండలో బటన్ నొక్కారని, ఇది ఆసరా కాదు జగన్ తోకరా అని.. మహిళలకు ఇచ్చేది గోరంత దోచేది కొండంత అంటూ కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆరో పించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారము గురువారం కందికుంట ఓ ప్రకటన విడుదల చేశారు. డ్వాక్రా రుణ మాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20 వేలు లబ్దిపొందారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ది రూ. 15 వేలకు తగ్గిపోయింది. ఈ రకంగా 50 లక్షల మంది డ్వాక్రా మహిళ లకు జగన్ రెడ్డి టోకరా వేశారన్నారు. నేడు రాష్ట్రంలో కోటీ 14 లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షలకే కుదించారని ఆరోపించారు. ఈ రకంగా 35 లక్షల మందికి మొండిచేయి చూపారన్నారు.

మిగతా 02 ▸▸

---

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



### 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు కోసం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ గాయత్రీ దేవి, అనంతపురం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఈ సంవత్సరం జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వినియోగానికి హక్కు కల్పించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇందుకోసం స్పెషల్ క్యాంపె యిన్ పెట్టి ఓటును నమోదు చేయాలని, స్వీప్ యాక్టివిటీలలో భాగంగా ఓటు హక్కు నమోదు చేపట్టామని, అవగాహన కల్పించామన్నారు. ఈవీఎంల ఉపయో గంపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించామని తెలిపారు. ఎన్నికల రోజు ఖచ్చితంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మీ ప్రాంతాలకు దగ్గర్లోనే పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా పోలింగ్ స్టేషన్లలో మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్, మెడికల్ టీం ఏర్పాటు, తదితర అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్పులను త్వరలో అందిస్తామని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఓటు వేయాలని, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు వారి స్నేహితులకు ఓటు హక్కు నమోదుపై తెలియజేయాల న్నారు. మన దేశానికి ఉన్న చరిత్ర ఏ దేశానికి లేదని, భవిష్యత్తులో మన దేశం అత్యంత శక్తివంతమైన దేశంగా మారనుందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు రావడం జరిగిందని, రిగ్గింగ్, మాల్ ప్రాక్టీస్ కు ఎలాంటి అవకాశం లేకుండా ఎన్నికల నిర్వహణకు ఇది దోహదపడుతుందన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతగా ఉపయోగించుకోవాలన్నారు.

మిగతా 03 ▸▸

---



### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా

## నమోదు చేసుకోవాలి..

జిల్లా కలెక్టర్ అరుణబాబు

**పుట్టపర్తి మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు పై బడిన అందరూ ఓటు హక్కు పొంది వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు.గురువారం పుట్టపర్తి పరిధి లోని ఏనుములపల్లి ఉన్నత పాఠశాలలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ 1950 సంవత్సరంలో ఎన్నికల సంఘం ఏర్పాటు అయిందని, 2011 నుండి ప్రతి యేటా జనవరి 25 న జాతీయ ఓటర్ దినోత్సవం జరువుకుంటున్నామన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల అన్నింటి కంటే ముఖ్య మైనది ఓటు హక్కుని,ఓటు హక్కు సమాజానికి సంబందించిదన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్క ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కులం,మతం,డబ్బులు చూడకుండా వంద శాతం ఓట్లు వేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.జిల్లాలో గత సార్వత్రిక ఎన్నికలలో 82 శాతం మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు 100 శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ రాబోయే సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలన్న ముఖ్య ఉద్దేశంతో కేంద్ర ఎన్నికల సంఘం 18 సంవత్సరాల యువతకు ఓటు హక్కును ప్రోత్సహిస్తుదన్నారు.

జిల్లాలో సుమారు 30 వేల మంది 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం జరిగిందని,18 సంవత్సరాలు నిండిన యువత ఫారం 6 ద్వారా ఓటర్ గా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత ఓటరుగా నమోదు అవుతామని ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ నారాయణప్ప, వెంకట రాముడు లను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. కొత్త ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేశారు. ఓటరు జాబితాకు కృషిచేసిన బిఎల్వోలు, సూపర్వైజర్లు, వీఆర్వోలకు బహుమతులు అందజేశారు.

---



## గణతంత్ర దినోత్సవం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఈనెల 26వ తేదీన శుక్రవారం నిర్వహించే గణతంత్ర దినోత్సవం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని పెరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను

మిగతా 03 ▸▸

---

## పీర్ల మకానంను ప్రారంభించిన ఎమ్మెల్యే, నగర మేయర్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

నగరంలోని సున్నపు గేరి లో డివిజన్ కార్పొరేటర్ తరిమెల అబూ సాలేహా ఆధ్వర్యంలో నిర్మించిన పీర్ల మకానాన్ని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కులమతాలకు ప్రతీకగా నిలిచే పీర్ల మఖానాలు అందరికీ ప్రార్థన నిలయాలని తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని

మిగతా 03 ▸▸

## బహుజన సమైక్య పార్టీ కార్యాలయం ప్రారంభం

**రాయదుర్గం టౌన్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలోని బంభం స్వామి లేఔట్ లో బహుజన సమైక్య పార్టీ నూతన కార్యాలయాన్ని చిందనూరు నాగరాజు గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్ని పార్టీల్లో చాలా బలమైన పార్టీ అన్నారు. ఈ పార్టీ రాజ్యాధికారం కోసం ప్రారంభించబడిందని, ఇప్పటిదాకా అన్ని పార్టీలు కుటుంబ పరిపాలనగా బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. దీనికి స్వస్తి చెబుతూ బహుజన సమాజ్ పార్టీని ముందుకు తీసుకుపోవాలని నా ఉదేశ్యం అన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి నా పార్టీ ఈ పార్టీ ఒక బ్రాహ్మణి వర్గమే దాదాపు 65 సంవత్సరాలు పరిపాలన జరిగిందన్నారు. ఇక్కడికి వచ్చేసరికి రెడ్డి, వర్గం నాయుడు,వర్గాలు పాలన తప్ప వేరే పాలన లేదు, బహుజనులు ఎంతమంది సీఎం,పీఎం, గా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు జరగబోయే బహిరంగ సభకు బహుజనులు అందరూ కలసి కదలి రండి,ఇప్పుడు నా సొంత ఊరైనా రాయదుర్గం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ప్రజలు బలపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఇన్చార్జి ఉల్లిగప్ప ,ఆర్యవైశ్య మహాసభ రీజనల్ కోఆర్డినేటర్ నగురూరు చంద్ర మహేష్, , రాయదుర్గం అధ్యక్షులు జి నాగరాజు, ఉపాధ్యక్షులు గంగాధర్, కరీం సాబ్,వడ్డే శ్రీరాములు, కనేకల్ మండల అధ్యక్షుడు కురుబ మల్లికార్జున, రాయదుర్గం మండల అధ్యక్షుడు పి రాజు, ఇతర మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్సీ మహా సమ్మేళనం గోడ పోస్టల్ విడుదల



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని అనంతపురం డివి జనల్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ పుల్లయ్య ఆధ్వర్యంలో ఎస్సీ మహా సమ్మేళన గోడ పోస్టర్న గురువారం విడుదల చేశారు. ఇందులో మాదిగలంతా కలిసికట్టుగా పోరాటం చేయాలని ఈ నెల 31 అనంతపురంలో మహా సమ్మేళనం కార్యక్రమానికి మాదిగలు అన్నలు, అక్క చెల్లెలు కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మన హక్కులు సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, రామాంజనేయులు, ఆదినారాయణ, ట్రైలర్ పుల్లయ్య, పిన్నేపల్లి రాజాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ నాగార్జున రెడ్డి, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎస్వి డిగ్రీ కళాశాల విద్యార్థులచే ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. జరగబోవు ఎన్నికల్లో సాంప్రదాయ ప్రకారం ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇలాంటి ఒత్తిళ్లకు ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా కుల, మత, జాతి కుల వర్గాలకు ప్రలోభాల కు గురికాకుండా ఉంటామని సీఐ నాగార్జున రెడ్డి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఎస్వీ డిగ్రీ కళాశాల కాలేజీ లెక్చరర్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో... రా కదలిరా సభను విజయవంతం చేద్దాం

### ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రం ఉరవకొండలో ఈ నెల 27వ తేదీన జరిగే రా.. కదలిరా చంద్రబాబు నాయుడి సభను విజయవంతం చేద్దామని నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు, జన సైనికులతో కలిసి గౌతమ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాలుగేళ్ల తొమ్మిది నెలల కాలంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న గొప్ప సంకల్పంతో తేదేపా - జనసేన పార్టీలు కలిసి ముందుకు వెళుతున్నామని చెప్పారు. వైకాపా పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలను పాలకులు గాలికి వదిలేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదని, రానున్న ఎన్నికల్లో తెదేపా తో కలిసి జనసైనికులు ముఖ్యమంత్రి జగన్ ను ఇంటికి సాగనంపేందుకు సిద్ధం కావాలన్నారు. నియోజకవర్గంలోని కూడేరు, బెలుగుప్ప, వజ్రకరూర్, విడపనకల్, ఉరవకొండ మండలాల నుంచి జన సైనికులు పెద్ద ఎత్తున జన సమీకరణకు తమ వంతు కృషి చేయాలని గౌతమ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, సుధీర్, అచ్చనాల కేశవ్, గోపాల్, జన సైనికులు దేవేంద్ర, రమేష్, తిలక్, మల్లికార్జున, మల్లేష్ గౌడ్, మణికుమార్ పాల్గొన్నారు.



## ప్రభుత్వం పెన్షనర్ల అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలి

### - ఉరవకొండ తాలూకా పెన్షనర్ల సంఘం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్ల అపరిస్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాటం చేయనున్నట్లు ఉరవకొండ తాలూకా పెన్షనర్ల సంఘం కార్యదర్శి వెంకట్ స్వామి, సంయుక్త కార్యదర్శి బుక్కిట్ల కృష్ణమూర్తి, కోశాధికారి నారాయణ, జిల్లా అబ్జర్వర్లు బి. కిష్టప్ప, కె. వేణుగోపాల్, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తాలూకా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నినదించారు. డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 11వ పి.ఆర్.సి లో ది.01.01.2022 నుంచి తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ను తిరిగి యధావిధిగా అంతకుముందు ఇస్తున్నట్లు 70 ఏళ్ళు నిండిన వారికి 10 శాతం, 75 పైబడిన వారికి 15 శాతం కు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డి. ఆర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. 11వ పి. ఆర్. సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు అన్ని గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. మెడికల్ రీ ఇన్సూర్మెంట్ పరిధి రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత వినతి పత్రాన్ని తహశీల్దార్ శ్రీధర్ మూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బి. గురు స్వామి, గోవిందప్ప, ఎం. చెన్నకేశవులు, రంగరాజు, జి. దత్తాత్రేయ, పి. నబీ సాబ్, పాటిల్ కోటేశ్వర్ గౌడ్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలిక ఆత్మహత్య

### నాలుగు నెలల క్రితమే వివాహం

### అత్తింటివారే చంపారని అనుమానం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని పిలిగుండ్ల క్వార్టర్స్ లో మైనర్ బాలిక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి చెందిన ఓ మైనర్ బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు నాలుగు నెలల క్రితమే వారి సమీప బంధువులతో వివాహం జరిగినట్లు తెలిపారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన నేపథ్యంలో ఆమె ఆత్మహత్య చేసుకుందా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పదవ తరగతి పిహెచ్ కేటగిరి విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి పీహెచ్ కేటగిరి విద్యార్థుల సర్టిఫికెట్లను గురువారం నగరంలోని పాత డీఈవో కార్యాలయంలో హెచ్ఎంలు, ఎంఈఓ 2ల బృందం పరిశీలించారు. 264 మంది పీహెచ్ విద్యార్థులకు గాను 255 విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు , పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్ తెలియజేశారు.

## కరిగానపల్లిలో డిప్లమో విద్యార్థి ఆత్మహత్య



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కరిగానపల్లిలో డిప్లొమో విద్యార్థి అభిషేక్ (16) ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం వెలుగులో వచ్చింది. కుందుర్పి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపిన మేరకు వివరాలు కరిగానిపల్లి సోమనాథ్ పెద్ద కుమారుడు అభిషేక్ బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం తమ బంధువులు ఉన్న తేనగల్లులోని తమ బంధువులు ఇంటికివెళ్లి వస్తానని చెప్పి ద్విచక్ర వాహనంలో వెళ్లాడు. పొలం పనుల నిమిత్తం గురువారం తన తండ్రి సోమనాథ్ తోటలోకి వెళ్లగా చెట్టుకు వేలాడుతున్న కొడుకు శవం చూసి కన్నీరుగా రోధించాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసులు నమోదు చేసుకుని శవాన్ని పోస్ట్ మార్టం చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ఆక్కులను తెలిపాడు.

## అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక 192టెట్రా ప్యాకెట్ల మ్యదం స్వాధీనం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూర్ గ్రామంలో డీసెంట్ ధాబా చెక్ పోస్ట్ వద్ద శెట్టూరు మండలం అడవి గొల్లపల్లి గ్రామానికి చెందిన వద్దే లక్ష్మన్న అను వ్యక్తి తన మోటార్ సైకిల్ ఎపి 02 ఇబి 8196 అను మోటర్ సైకిల్ నందు 192 టెట్రా ప్యాకెట్ల 90ఎంఎల్ ను తీసుకొని వస్తుండగా శెట్టూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ వారి సిబ్బందితో పాటు పట్టుకుని అరెస్టు చేసి, అతని వద్ద ఉన్న 192 టెట్రా కర్నాటక రాష్ట్రంకి చెందిన ప్యాకెట్లు మరియు మోటార్ సైకిల్ సీజ్ చేసి రిమాండ్‌కు పంపిడం జరిగింది.

## నిదనవాడలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండలం నిదనవాడ గ్రామంలో గురువారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంను నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ చంద్ర బాబు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన వెంటనే రాష్ట్రంలో మహిళలు కు సంక్షేమ పథకాల పండుగే పండుగని పేర్కొన్నారు. మహాశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థి కి రూ.15,000 లు తో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని గ్రామ మహిళలు కు, ప్రజలకు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి కర పత్రాలు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా కాదు.. జగన్ టోకరా

మొదటి పేజీ తరువాయి

మద్యం ధరలు మూడు రెట్లు పెంచి రూ. 2 లక్షల విలువ గల నాసిరకం మద్యం అమి, భార్యాబిడ్డలు తినాల్సిన మందు బాబుల కష్టార్జితాన్ని మద్యం ద్వారా జగన్ రెడ్డి దోచుకుతిం టున్నాడని ఆరో పించారు. సీఎం జగన్ రెడ్డి మహిళా ద్రోహి కాదా? చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వలేదని విమర్శించారు. ప్రతి వస్తువుపై ధరలు పెంచి ఒక్కో కుటుంబంపై 57 నెలల పాలనలో రూ.3 లక్షల భారం మోపారు. జగన్ ఇచ్చేది గోరంత దోచేది కొండంత. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీ రూ.5 లక్షలకు వర్తింపజేస్తే, దాన్ని జగన్ రెడ్డి రూ.3 లక్షలకు కోత కోసి మో సం చేశాడు. ఆ రూ.3 లక్షలకు కూడా సున్నా వడ్డీ కేంద్రమే భరిస్తోం ది, కానీ జగన్ ఇచ్చింది సున్నా అన్నారు.

ఉచితంగా ఇళ్లు ఇస్తా నని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ. 10 వేల నుంచి రూ.30 వేలు బలవం తంగా వసూలు చేశాడన్నారు. సెంటు పట్టాలో ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పు లపాలు చేశారు. టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు ఇవ్వలేదని తెలిపారు. పెళ్లి కానుకల రద్దు, కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశార న్నారు. అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ. 6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ. 1000 మాత్రమే అని పేర్కొన్నారు.జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతం కాగా, ఏపీలో మాత్రం 96.2 శాతం నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది.

వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నా రులు మిస్సయ్యారు. 2019తో పోలిస్తే 2021 మహిళల అదృశ్యం ఘటనలు 43.45 శాతం, చిన్నారుల అదృశ్యం ఘటనలు 53. 61శాతం పెరిగాయ న్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 57 నెలల్లో మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోద య్యాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతున్నారు. అయినా మహిళలను బాగు చేశాను.. మహి ళలను ఉద్దరించాను అని జగన్మోహన్ రెడ్డి చెప్పుకోవడం మోసకారితనమే ఆరో పించారు.

## బెలుగుప్పలో రియా హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో ఈ నెల 28వ తేదీ ఆదివారం శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు రియా హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అభినందనలతో కార్యనిర్వాహకులు మోదుపల్లి లక్ష్మీప్రసాద్, ఆవులన్న సర్పంచ్ ఆంధ్రు రామ్మోహన్, ఈ కార్యక్రమంలో సేవలు అందించే డాక్టర్లు మోదుపల్లి ఉదయ్ కుమార్, ఎండి జనరల్ ఫిజీషియన్ మరియు డాక్టర్ దేవినేని గీతా స్వర్ణ ఎంఎస్ జనరల్ సర్జన్ రియా హాస్పిటల్ వారిచే బిపి, షుగర్, ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే వారికి డాక్టర్లు ఉచిత వైద్య శిబిరంలో చికిత్సలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారికి ఉచితగా మందులు కూడా ఇవ్వబడునని కార్య నిర్వాహకులు తెలిపారు. వైద్య చికిత్స కోసం వచ్చిన వారికి భోజన సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. కావున ఎవరికైనా అనారోగ్య సమస్యలుంటే 28వ తేదీ ఆదివారం శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల నందు వైద్య శిబిరంలో వారి సమస్యలను తెలిపి ఉచిత చికిత్స చేయించుకోవాలని తెలిపారు.

## టిడిపి అధినేత చంద్రబాబు సభను విజయవంతం చేయండి - టిడిపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఈ నెల 27వ తేది ఉరవకొండలో టిడిపి అధినేత చంద్రబాబు సభకు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి నాయకులు తెలిపారు అనంతరం జిల్లా నాయకులు మల్లికార్జున, రాధాకృష్ణ, పెద్ద తిప్పయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయామంటున్నారని, ప్రజలే మా ఖర్చులతో స్వచ్ఛందంగా ఉరవకొండ జరిగే చంద్రబాబు సభకు తరలివస్తున్నామంటున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధిక మెజార్టీతో గెలుస్తుందని అని అన్నారు. అంతేకాక మండలంలోని ప్రతి గ్రామంలో నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలను, ప్రజలను తరలించాలని మండల వ్యాప్తంగా దాదాపు100 ఐచర్, బులోరా వంటి వాహనాలలో మండలం నుంచి నాలుగు నుంచి ఐదువేల దాకా కార్యకర్తలు నాయకులు తరలి వెళ్తామని సభను దిగ్విజయంగా విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల్ నాయకులు ఆవులన్న, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, దుద్దేకుంట తిమ్మప్ప, విరుపాపల్లిరాధాకృష్ణ, రామసాగరం దివాకర్, ఎర్రి స్వామి, త్రివేది నాయుడు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామీణ పౌర సేవా సమితి ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎస్కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు వయోజనులైన డిగ్రీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఓటు ను అమ్ముకోకూడదు, ప్రలోభాలకు లొంగకుండా మంచి అభ్యర్థులకు ఓటు ను వేయాలని ఈ సందర్భంగా వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రూరల్ సిఐ మహేశ్వర్ రెడ్డి ఓటర్ ప్రతిజ్ఞను విద్యార్థులచే చెప్పించడం జరిగింది. అలాగే కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, జనార్ధన్ శాస్త్రి, బస్వారాజ్, అడ్వాకెట్ తిమ్మప్ప, మరియు పెద్దలు శివరామ్ సార్, సమితి సభ్యులు అనిల్, రామచంద్ర, లాల్ రెడ్డి, బాలరాజ్, చాకలి సురేష్, చరణ్, పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్టాల్స్, శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సీటింగ్ ఏర్పాటు, తాగునీటి సరఫరా, తదితర అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అడిషినల్ ఎస్పీ హనుమంతు, ఆర్డీఓ జి.వెంకటేష్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, తహసీల్దార్ లు విజయలక్ష్మి, హరికుమార్, ఉషారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల మకానంను ప్రారంభించిన ఎమ్మెల్యే, నగర మేయర్

మొదటి పేజీ తరువాయి



వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ రిజ్వాన్, నగర డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వైఎస్ఆర్సిపి జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైపుల్ల బెగ్, అనంత చంద్రారెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ఫ్లాస్ మాబ్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** దేశభక్తి, ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గుంతకల్లు శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఫ్లాస్ మాబ్ ఆకట్టుకుంది. తొలిసారిగా గుంతకల్లు పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అందరూ ఆసక్తిగా తిలకించారు. శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల విద్యార్థులు గుంతకల్లు పట్టణం ప్రధాన వీధిలో పొట్టి శ్రీరాములు సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ లో నిర్వహించిన ఫ్లాస్ మాబ్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ కేసీ హరి, ప్రిన్సిపాల్ పి గోపాల్ ప్రారంభించారు. నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతం రోడ్డుపై ఒక్కసారిగా కాలేజీ విద్యార్థులు చేసిన నృత్యాలు చూడడానికి వచ్చిన జనంతో నిండిపోయింది. నిత్యం పుస్తకాలతో కళాశాల గదిలో గడిపే విద్యార్థులు కాస్త సందడిగా గడిపారు. రిపబ్లిక్ దినోత్సవం, జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని దేశభక్తి అంశంపై ఫ్లాస్ మాబ్ కొనసాగింది. ప్రధాన వీధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల విద్యార్థులు ర్యాలీగా తరలివచ్చి నృత్యాలు చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఫ్లాస్ మాబ్ ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. విద్యార్థులు ఫ్లాస్ మాబ్ తో ఔరా అనిపించారు. ప్రధాన వీధుల్లో ప్రజలు విద్యార్థులు చేసిన నృత్యాలు చూసి అక్కడ ఉన్న ప్రజలు పెద్దగా అరుస్తూ వారిని అభినందిస్తూ ఆసక్తిగా తిలకించారు. వాహనదారులు కాసేపు ఆగి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను తిలకించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఈ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సమాజంలో దేశభక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ కేసి హరి, ప్రిన్సిపాల్ పి గోపాల్ తెలిపారు. దేశభక్తి, ఓటు పై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### దళిత మహిళ తహశీల్దార్ పై

# సస్పెన్షన్ ఎత్తివేయాలి

### ఆర్ఈఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**



రాజకీయ కుట్రలో భాగంగా బత్తలపల్లి దళిత మహిళ తహసిల్దార్ పై విధించిన సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని ఆర్ఈఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నగరంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. రామచంద్ర, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డా. సి. తిరుపాల్ మాట్లాడుతూ దళిత మహిళ ఉద్యోగిపైన ధర్మవరం తాసిల్దారును ఎస్సీ ఎస్టీ భూముల ను స్థానిక ఎమ్మెల్యేకు అనుకూలంగా చేసిందని నిరాధారణమైన ఆరోపణలు చేస్తూ సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. ఎస్సీ ఎస్టీ భూములు విషయంలో తాసిల్దార్ కు పూర్తిస్థాయి అధికారాలు ఉంటాయా, ఈ భూమిపై అధికారం ఆర్డీవో, జిల్లా కలెక్టర్లకు మాత్రమే నిర్ణయాధికార అధికారం ఉంటదని, రాజకీయ కుట్రజేసి దళిత తాసిల్దార్ పై వివక్షతతో ఏకపక్షంగా సస్పెండ్ చేసిమాదిగ ఎమ్మార్వో మానసిక క్షోభకు గురి చేయడం తగదన్నారు. సస్పెన్షన్ తక్షణం ఎత్తివేయకపోతే పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపాలు, హనుమంతు, చెన్నంపల్లి ఓబులేసు, బండారు కుల్లయప్ప ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి యు రమణ ,సుదర్శన రాచపల్లి రామంజి ,రామకృష్ణ, పకీరప్ప ఓబులేసు శ్రీనివాసులు ,వెంకటాపురం, చంద్ర, మరుపూరు నరేష్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

మొదటి పేజీ తరువాయి



ఎన్నికల్లో తమకు నచ్చిన వారికి ఓటు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. డిఆర్ఓ గాయత్రీ దేవి మాట్లాడుతూ మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని, మన దేశంలో ఓటు హక్కుకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. చాలామంది ఓటు హక్కు ఉన్నా పోలింగ్ స్టేషన్ కు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడంలేదని, అందరూ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మొదటిసారి ఓటర్లుగా నమోదు చేసుకున్న విద్యార్థులకు ఎపిక్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఓటర్ల జాబితా తయారీలో బాగా పనిచేసిన ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్లకు, సీనియర్ అసిస్టెంట్లకు మెమెంటోలను జిల్లా కలెక్టర్ అందజేశారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. అంతకుముందు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవుతామని, ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణిసుస్మిత, ఈఆర్ఓలు సుధారాణి, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, కరుణకుమారి, వెంకటనారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, తహసీల్దార్ లు బాలకిషన్, హరికుమార్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచు కొండన్న మృతి తీరని లోటు

### ప్రభుత్వ విద్యా సలహాదారుడు ఆలూరు సాంబ శివారెడ్డి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం పరిధి లోని సిద్దరాంపురం గ్రామ పంచాయతీ సర్పంచు జి.కొండన్న(49) మృతి పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న కొండన్న బెంగళూరులో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ తెల్లవారుజామున మృతి చెందారు. సాంబశివారెడ్డి, వైఎస్ఆర్సీపీ శింగనమల ఇంచార్జ్ వీరాంజనేయులు పూలమాలలు వేసి కొండన్నకు నివాళులర్పించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సాంబ శివారెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో , జడ్పీటీసీ నీలం భాస్కర్,మాజీ ఎంపీపీ గువ్వల రాజశేఖర్ రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### పోగొట్టుకున్న బంగారం

# తిరిగి అప్పగింత

### అభినందించిన డి.ఎస్.పి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పోగోట్టుకున్న మూడు తులాల బంగారు ఆభరణాలు అందజేసిన వ్యాపారిని అభినందించిన అనంతపురం డీఎస్పీ

**వివరాలు** ... అనంతపురంలోని హౌసింగ్ బోర్డుకు చెందిన రామచంద్రుడు గురువారం హౌసింగ్ బోర్డు స్టేట్ బ్యాంకుకు వెళ్లి అకౌంట్లో కొంత డబ్బు జమచేశాడు. అనంతరం స్థానిక డీ మార్ట్ సమీపంలోని వెంచర్ కు ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. మూడు తులాల బంగారు ఆభరణాలున్న బ్యాగును సదరు ద్విచక్ర వాహనానికి తగిలించికెళ్లాడు. మార్గంమధ్యలో సదరు బ్యాగు కిందకు పడిపోయింది. ఇదేమి గమనించకుండా రామచంద్రుడు ఇంటికి వెళ్లాడు. అటుగా వెళ్తున్న పండ్ల వ్యాపారి మహమ్మద్ వలీకి (అజాద్ నగర్ ) ఆ బ్యాగు దొరికింది. సమీపంలో ఉన్న వారిని ఆరా తీశాడు. కానీ ఆ బ్యాగు ఎవరిదనేది తేలకపోవడంతో ఇంటికి తీసికెళ్లాడు. అందులో పరిశీలించగా బంగారు చైన్, కమ్మలు (ముడు తులాలు) ఉన్నట్లు గుర్తించాడు. ఆ బ్యాగులో ఉన్న బ్యాంకు పాసుబుక్ ఆధారంగా రామచంద్రుడికి సంబంధించినదని కనుగొన్నారు. అదే సమయంలో స్థానిక 4 వ పట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై నాగమధును సంప్రదించి బాధితుణ్ణి రప్పించారు. అనంతపురం డీఎస్పీ జి. ప్రసాదరెడ్డి మహమ్మద్ వలీని అభినందించారు. సదరు బ్యాగును బాధితుడికి అందజేశారు. మహమ్మద్ వలీ నిజాయితీని మెచ్చుకుని రామచంద్రుడు ఔదార్యంగా రూ. 5 వేలు ఇచ్చాడు.

## బెలుగుప్ప మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తనిఖీ చేశారు. గురువారం బెలుగుప్ప మండలంలోని కాలువపల్లి, దుద్దేకుంట మరియు కోనంపల్లి గ్రామములోని పోలింగ్ కేంద్రాలైన 212, 213, 214, 215, 220, 221లను, జీడిపల్లి, అంకపల్లి, రామసాగరం, తగ్గుపర్తి, బెలుగుప్ప మరియు బెలుగుప్ప తాండాలోని పోలింగ్ కేంద్రాలైన 199, 198, 197, 196, 195, 194, 193, 191, 192, 185, 186, 187,188,190 లను, యర్రగుడి, ఆవులెన్న, వెంకటాద్రిపల్లి, శిర్పి మరియు హనుమిరెడ్డిపల్లి గ్రామాల్లోని 200, 201, 208, 209, 222 పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతుల కల్పనపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఓబులేషు, ఏవో పృథ్వి సాగర్ ,ఎస్సై శివా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హర్షవర్ధన్ రెడ్డి, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంతో...

## ప్రజాస్వామ్యానికి కొత్త శక్తిని తీసుకురావాలి

**ఉరవకొండ తహశీల్దార్ శ్రీధర్ మూర్తి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ రచయితలు 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ వజ్రాయుధం లాంటి ఓటు హక్కు అవకాశం కల్పించారని, నిర్ణీత వయస్సు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందడమే కాకుండా ఓటు వినియోగంతో మన ప్రజాస్వామ్యానికి కొత్త శక్తిని తీసుకురావాలని ఉరవకొండ తహశీల్దార్ శ్రీధర్ మూర్తి అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని తాసిల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని 80 ఏళ్ల పైబడిన సీనియర్ సిటీజన్లు దండా కేశన్న, విశ్రాంత ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి ఎర్రి స్వామి లను శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీధర్ మూర్తి, సీనియర్ సిటిజన్ దండా కేశన్న మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటింగ్ శాతం పెరిగేందుకు యువత నడుం బిగించాలని, దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో యువత పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. జాతి, మత, కుల భేదాలు లేకుండా భారతదేశమే ఓటు హక్కు కల్పించిందన్నారు. తొలుత అందరికీ ఓటు హక్కు ఉండేది కాదని, స్వాతంత్రం వచ్చాక 21 ఏళ్ళు నిండిన పౌరులకు ఓటు హక్కు ఉండేదని, అనంతరం 18 ఏళ్లకు కుదించారని చెప్పారు. ప్రస్తుతం ఎవరి ఓటు వారు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, యువత తప్పకుండా ఓటు నమోదు చేసుకొని, నచ్చిన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో నిర్భయంగా ఎన్నికల్లో ఓటు వేస్తామని ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ హరిప్రసాద్, సీనియర్ ఎన్నికల సహాయకులు సాయి వంశీకృష్ణ, రీ సర్వే ఉప తాసిల్దార్ నరేష్, వీఆర్వోలు పెన్నోబులేసు, ఈశ్వర్ రెడ్డి, కృష్ణ కీర్తి, భాస్కర్, మనోహర్, వెంకట్ నాయుడు, జూనియర్ సహాయకులు నాగ ముని, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## శభాష్.. బద్దే నాయక్

**పుట్టిన ఊరు కోసం స్వంత నిధులతో రహదారి మరమ్మత్తులు**

**గుంతల రోడ్డు పై దాదాపు 3కిలోమీటర్లు మేర మట్టి వేసి చదును చేయించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఓ మారుమూల ప్రాంతం వెంకటంపల్లి. ఆ గ్రామంలో పేదింటిలో విద్యా కుసుమం విరబూసి, ఉపాధ్యాయ వృత్తి లో రాణిస్తున్న ఉపాధ్యాయుడు బద్దే నాయక్. పుట్టిన ఊరు కోసం ఏదైనా చేయాలన్న తపన ఆనాడు తాను చదివేటప్పుడు పడ్డ ఇబ్బందులు మరో విద్యార్థి పడకూడదు అని విద్యార్థులకు ఆర్థిక సాయం, పేదవారికి వైద్యానికి చేయూత అందిస్తూ ముందుకు సాగుతున్నారు బద్దే నాయక్. ఇలాంటి తరుణం లో సొంత గ్రామానికి వెళ్లాలంటే గుంతలు, గుంతలు ఉండడం తో మరో ప్రాంతానికి వెళ్లాలన్న వేరే ప్రాంతం వారు రావాలన్నా ఇబ్బంది పడే వారు గ్రామస్తుల కోరిక మేరకు పుట్టిన ప్రాంతం కోసం ఇప్పటికే మినరల్ వాటర్ ప్లాంట్ వేయగా, ప్రస్తుతం దురదకుంట గ్రామం నుండి వెంకటంపల్లి గ్రామం వరకు దాదాపు 3కిలోమీటర్లు గుంతలు గుంతలు ఉన్న రోడ్డు పై స్వంత నిధులతో మట్టి వేయించి రోడ్డు మరమ్మత్తులు చేయించారు. దీంతో గ్రామస్తులు శబాష్ బద్దే నాయక్ శబాష్ అంటూ ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

నేడు నగరంలో సంత్ శ్రీసేవాల్ మహారజ్ శాంతి

## సద్భావన రథయాత్ర

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**



బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు సందర్భంగా నేడు అనంతపురం పట్టణంలో మాతా జగదాంబ, సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్ర నిర్వహిస్తున్నట్లు టిటిడి బోర్డ్ సభ్యులు, సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి సి. ఆశ్వర్థనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాలాజీ నాయక్, పి.బాబు నాయక్ తెలిపారు. గురువారం ఆర్,బి అతిథిగృహంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్ర గోడపత్రాలు, కరపత్రాలు, బ్రోచర్లను ఆవిష్కరించారు. ఆనంతరం సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి అశ్వర్థ నాయక్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలాజీ నాయక్, బాబు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జన్మస్థలం సేవాఘడ్ నందు ఫిబ్రవరి 13, 14, 15 తేదిల్లో సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుబాలో భాగంగా ఆనవాయితీగా జయంతి ఉత్సవాలకు ఆహ్వానం పలుకుతూ ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శాంతి సద్భావనరథయాత్ర శు క్రవారం అనంతపురం నగరంలో నిర్వహిస్తున్నట్లుతెలిపారు. బంజారా భవన్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు శాంతి సద్భావన రథయాత్ర ప్రారంభమై టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, విద్యుత్ నగర్ సర్కిల్ మీదుగా ఆదర్శ్ నగర్ లోని మారెమ్మతల్లి దేవాలయాన్ని సందర్శించి నాయక్ నగర్లోని మరియామా యాడి దేవాలయ వద్దరథయాత్ర ముగుస్తుందన్నారు. బంజారా కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాగడ్ ట్రస్ట్ కోశాధికారి బాలా నాయక్, ఉపాధ్యక్షులు బిఆర్ రంగ్లా నాయక్, ఏఐబిఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ నాయక్, రామాంజనేయులు నాయక్, ప్రసాద్ నాయక్, నరేష్ నాయక్, మహిళా విభాగం నాయకులు సుగుణ బాయి, శివమణి బాయి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్సిప్ లో పతకాలు సాధించిన ముగ్గురు క్రీడాకారులను సత్కరించిన జిల్లా ఎస్పీ కే కే ఎన్ అన్బురాజన్. గోవా వేదికగా ఈనెల 9 నుండి 13 వ తేదీ వరకు 22 వ జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్సిప్ -2024 నిర్వహించారు. ఈ ఛాంపియన్సిప్ పోటీలలో అనంతపురం జిల్లా నుండి నలుగురు క్రీడాకారులు పాల్గొన్నారు... ఒకటి బంగారు, రెండు సిల్వర్ పతకాలు జిల్లాకు దక్కాయి. జిల్లాకు చెందిన సాకే బాబుకు ఎఫ్ 56 షాట్ పుట్ లో బంగారు పతకం... నీలం పల్లవి మరియు నీలం సంజీవరెడ్డిలకు చెరో సిల్వర్ పతకాలు దక్కించుకున్నారు. పతకాలు సాధించిన ఈ ముగ్గుర్ని గురువారం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ డి.పి.ఓ లోని తన ఛేంబర్లో సత్కరించి సాధించిన పతకాలను మెడలో వేశారు. ఈకార్యక్రమంలో నాగరాజు, శ్రీనివాసులు మరియు సాప్ కోచ్ మంజుల పాల్గొన్నారు.

## సరోజమ్మకు నివాళులర్పించిన ఏపీఐసీసీ చైర్మన్ మెట్టు గోవింద్ రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం రూరల్ పరిధిలోని గ్రామ దట్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ప్రతాపరెడ్డి మాతృమూర్తి సరోజమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఏపీ ఐసీసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి ఆమెకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు వైసీపీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం నుండి రూ.5లక్షలు మంజూరు చేయించిన గుంతకలు ఎమ్మెల్యే

**రూ.1లక్ష6వేలను ఎమ్మెల్యే వైవిఆర్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు**

**గుంతకల్లు అర్బన్/రూరల్, మేజర్ న్యూస్ :**

గుంతకల్లు మండలం గుర్రబాడు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ దళిత రామాంజనేయులు బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించడంతో శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. అదేవి ధంగా గుంతకల్లు మండలానికి సంబంధించిన ఎంజిఎన్ఆర్ఇ జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు తమ వంతు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. గురువారం శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా దళిత రామాంజనేయులు భార్య జి మహాలక్ష్మికి 1 లక్ష 6వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టాఫ్ మాట్లాడుతూ మాకు మా నాయకుడు ఎమ్మెల్యే వైవిఆర్ అన్నే ఆదర్శమని ప్రతిరోజు ఏదో ఒక రూపంలో ఆయన అందిస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను చూసి మేము కూడా మా తోటి సోదరుడు ప్రమాదానికి గురి కావడంతో ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్న ఉద్దేశంతో మా వంతు ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలియజేశారు.

## బూత్ లెవెల్ కన్వీనర్లతో టిడిపి సమావేశం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయం వద్ద గురువారం యాడికి టిడిపి ఇంచార్జ్ కడప రవిశంకర్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో ఆయన మాట్లాడుతూ బూతులు కన్వీనర్లు కొత్త ఓటర్ల లిస్టు ఉందని వాటిలో మార్పులు చేర్పులు చూసుకోవాలని అందులో ఎవరి ఓట్లు ఉన్నాయి, ఎవరివి తొలగించారు అన్నది కూడా మండల నాయకులు చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగయ్య, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి, వడ్డెర్ల సంఘం అధ్యక్షులు మధురాజు, బొట్టు శేఖరు, నాగరాజ్ గౌడ్, లక్ష్మీనారాయణ, బోయరెడ్డిపల్లి, నాగేశ్వరరావు, చిట్టిబాబు, శేఖర్ నాయుడు, ఏపీ ఫైబర్ టెక్నీస్ చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యాడికిలో సినీ నటుల సందడి...

**వివాహానికి హాజరైన సుమన్, భానుచందర్**



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గురువారం సినీ నటులు సందడి చేశారు. యాడికి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి జూటూరు అబ్దుల్ రఫీ కుమారుడు వివాహం రిసెప్షన్ కు ప్రముఖ సినీ నటుడు సుమన్, భానుచందర్ హాజరయ్యారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఒక వివాహ వేడుకలో వారు పాల్గొన్నారు. ఇద్దరు హీరోలు కారు దిగగానే మూకుమ్మడిగా ప్రజలు పెద్ద ఎత్తున ఎగబడ్డారు. అనంతరం పెళ్లి కుమారుడి తరఫున బంధువులు భారీగా బాణాసంచార పేలుస్తూ సిను నటులకు శాలువాలు కప్పి పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి విందులో పాల్గొన్నారు. యాడికి ప్రజలు వారితో ఫోటోలు దిగడానికి సెల్ఫీలకు ప్రజలు ఇవ్వబడ్డారు. ఏదైతేమీ మన ఊర్లో ఇద్దరు సినీనటులను కల్లారా చూసామని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు

# గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి



మడకశిర మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే పట్టణం లోని పెనుకొండ రోడ్డులో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గురువారం వేకువ జామున జింకల మంద రోడ్డు దాటుతుం డగా అటుగా వెళ్తుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో జింక మృతి చెందినది. ఈ రోడ్డు ప్రమాదంలో జింక దేహం పూర్తిగా చిద్రమై దేహం లోపలి అవయవాలు రోడ్డు పై చెల్లాచెదురుగా పడివున్న దృశ్యం వన్యప్రాణుల ప్రేమికుల మదిని తీవ్రంగా కలిచి వేసింది. ఇదిలా ఉండగా నెలరోజుల వ్యవధిలోనే సహజ సిద్దంగా, ఇతర క్రూర మృగాల బారిన పడి జింకలు మృతి చెందిన సంఘటన లేవులు కాని రోడ్డు ప్రహాదంలో మృతి చెందిన సంఖ్య అధికంగా వుంటోంది. ప్రధానంగా అటవి ప్రాంతంలో వన్యప్రాణుల కనీస అవసరాలైన ఆహార, నీటి సౌకర్యాలు లభించక పోతుండంతో ఆహారాన్వే షణలో భాగంగా జింకలు అటవి ప్రాంతం వదలి వస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడి అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతుండడం అటవి శాఖాధికారుల చిత్తశుద్ధి విదులపై శంకించాల్సిన పరిస్థితిని నెలకొంది. ఇలా అర్ధాంతరంగా అసువులు బాస్తున్న జింకల పరిస్థితి చూసైన అటవి శాఖాధికా రులు గుణపాఠం నేర్చుకోక పోవడం విచారకం. ఇలాంటి సంఘటలు పునరావృతం కాకుండా ఇప్పటి నుండైన అధికారులు అటవి ప్రాంతంలో వన్యప్రాణులు అటవి ప్రాంతం నుండి బయటికి రాకుండా కనీస మౌళిక అవసరాలు (ఆహార, నీటి నిలువ గుంటలు) సమకూర్చడంతో పాటు అటవి ప్రాంతాలకు చేరువలో వుండే ప్రధాన రోడ్లపై జింకల సంచారంఅధికంగావుంటున్న నేపత్యంలో ముందుస్తుగా ఆశాఖాధికారులు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో , జింకలు అధికంగా రోడ్డు దాటే ప్రాంతాల్లో విదిగా సిబ్బంది ఏర్పాటు చేస్తే జింకల అకాల మరణాలను ఆపగలమని వన్యప్రాణుల ప్రేమికులు సూచిస్తున్నారు.

## ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి : తహసీల్దార్



రొళ్ల, మేజర్ న్యూస: 18 సంవత్సరాలుపై బడిన అంద రూ ఓటు హక్కు పొంది వంద శాతం ఓటు హక్కును వినియో గించుకోవాలని తహసీల్దార్ హసీనా సుల్తానా పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో 14వ జాతీ య ఓటరు దినోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి సం వత్సరం జనవరి 25 న జాతీయ ఓటర్ దినోత్సవం జరువుకుంటున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు పై బడిన అందరూ ఓటు హక్కు పొంది వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు 100 శాతం ఓటు హక్కు వినియోగిం చుకోవాలని సూచించారు. మండలంలో 15,660 మంది పురుషులు, 15,017 మహిళ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. నమోదు ప్రక్రియ రాబోయే సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ వరకు నిర్వహించడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత ఓటరుగా నమోదు అవుతామని ఓటు హక్కును వినియో గించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చాలా ఏళ్లుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు. ఓటరుగా కొత్తగా నమోదైనా వారికి కార్డులు అందజేశారు . ఓటరు జాబితాకు కృషిచేసిన బిఎల్వోలు, సూపర్వైజర్లు, వీఆర్వోలకు బహుమతులు అందజేశారు.

## ఎం.రాయపురం బస్ సర్వీస్ ప్రారంభం

రొళ్ల, మేజర్, న్యూస్ : రొళ్ల మండలంలోని ఎం రాయపురం ఆర్టీసీ బస్సు సర్వీస్ ను గురువారం ప్రారంభించారు. గత కొన్నేళ్ల నుండి ఈ గ్రామం మీదుగా బస్సు సర్వీస్ తిరుగతుండేది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత డిపో అధికారులు కలెక్షన్ తగ్గిందని సాకు చూపుతూ ఈ సర్వీస్ ను ఆపేసారు. దింతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ సమీపంలో కర్ణాటక రాష్ట్రము గ్రామాలకు వెళ్ళి బస్సు సర్వీస్ లను ఆశ్రయిచేవారు. మండల కేంద్రానికైతే కాలినడకన వచ్చేవారు. దింతో ఇటీవలే స్థానిక జడ్పీటీసీ అనంతరాజు తో గ్రామస్తులు కలిసి డిపో మేనేజర్ కు విన్నవించుకున్నారు. స్పందించిన అధికారులు మార్గాన మడకశిర నుండి శిర వరకు గ్రామం మీదుగా సర్వీస్ ప్రారంభించారు. దింతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలిపారు.



## హోరా హోరీగా
# ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ ట్రస్ట్ సౌజన్యంతో అండర్ 14 స్థాయిలో ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్బాల్ టోర్నమెంటులు హోరా హోరీగా జరుగుతున్నాయి. ఈ బాస్కెట్బాల్ క్రీడలు ఈనెల 24 నుండి 26 వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా ఆత్మీయ ట్రస్ట్ వైస్ చైర్మన్ శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని, మ్యాచ్లను ప్రారంభించారు. అనంతరం ఆత్మీయ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకుని రాణించాలని తెలిపారు. ప్రతి ఓటమి రేపటి గెలుపునకు సోపానం అవుతుందని తెలిపారు. కార్యదర్శి హిదాయత్తులా మాట్లాడుతూ మొదటి సెమీఫైనల్ బాలుర విభాగంలో అనంతపురం ఎస్ ఎస్ బి ఎన్ స్కూల్ జట్టు అనంతపురం ఎరా స్కూల్ జట్టు తలపడగా 37, 35 కేవలం రెండు పాయింట్లతో ఎస్ఎస్బిఎన్ స్కూల్ ఫైనల్ కు చేరుకుందని తెలిపారు. రెండవ సెమీఫైనల్‌లో బాలుర విభాగం, బాలికల విభాగం సెమీఫైనల్స్ 26వ తేదీ ఉదయం నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం బాలుర, బాలికల ఫైనల్స్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కోచ్ సంజయ్, అనంతపురం జిల్లా కోచులు నరేంద్ర, లతా, ఉమ్మడి జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఉరవకొండ పర్యటనకు తరలిరండి

**– పోలిట్‌బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు పిలుపు**



రాయదుర్గం టౌన్ న్యూస్ : ఈ నెల 27న ఉరవకొండలో రా..కదలిరా నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఆ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. జగన్ మోస పూరిత హామీలతో నష్టపోయామని స్వయంగా ప్రజలే చర్చించుకుంటున్నారన్నారు. అలవు కానీ హామీలు, సాధ్యం కానీ నవరత్న పథకాలతో జగన్ సర్కార్ ప్రజల్ని నట్టేట ముంచిందన్నారు. రాష్ట్రంలో హింసాత్మక చర్యల పాల్పడటం, ప్రశ్నించిన గొంతులకు సంకెళ్లు వేయడం జగన్ కు పరిపాటిగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జగన్ తన స్వార్థం కోసం అవినీతి ప్రదేశ్ గా మార్చేశాడని కాలవ మండిపడ్డారు. ఆశగా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయకపోవడంతో యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయిందన్నారు. జగన్ కక్ష పూరిత, నిరంకుశ వైఖరి పట్ల పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కాలవ సూచించారు. 27వ తేది ఉరవకొండలో జరిగే రా.. కదలిరా.. బహిరంగ సభకు రాయదుర్గం నియోజకవర్గం నుండి 12 వేల మందిని తరలించాలని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు ఆ పార్టీ నాయకులకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, నియోజకవర్గ పరిశీలాకులు పర్వీన్ తాజ్ , జనసమీకరణ పరిశీలా కులు గోవర్ధన్ రెడ్డి,గౌస్ మొహిద్దిన్, మురళి, విశాలాక్షి మండల కన్వీనర్లు లాలెప్ప, యు. హనుమంత రెడ్డి, కురుబ హనుమంతు, గిరిమల్లప్ప, బలరామి రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జిలు పాటిల్ మోహన్ రెడ్డి, మాలపాటి ధనుంజయ, కొండాపురం కేశవరెడ్డి, ఉప్పర ఆనంద రాజు, మారుతి, గొల్ల నాగరాజు, సిద్దప్ప, ఐనయత్, పొరాళ్ళ పురుషోత్తం, కాలవ సన్నన్న, కాటా వెంకటెషులు, బండి కృష్ణ మూర్తి, బండి భారతి, కౌనిలర్లు కురుబ ప్రశాంతి, గాజుల వెంకటేషులు, కద్దిపూడి మహబూబ్ బాషా, బుల్లారీ జ్యోతి,పూజారి తిప్పయ, బంగి శంకర్, సంపత్ కుమార్, పోట్ల రవి, వన్నారెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే
# సేవాభావం అలవర్చుకోవాలి

**– ఎన్‌ఎస్‌ఎస్ ప్రారంభ కార్యక్రమంలో వక్తలు పిలుపు**

కుందుర్పి, మేజర్ న్యూస్ : విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ సేవభావంను అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కుందుర్పి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజులు పాటు మండల పరిధిలోని కరిగానపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంపును కోఆర్డినేటర్ ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గురువారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, గ్రామసర్పంచ్ నాగేంద్ర కరిగానపల్లి పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు చిరంజీవిలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విలువలతో కూడిన చదువు నేర్చుకుంటూ మహిళలను గౌరవించాలన్నారు. విద్యార్థి దశనుండే ప్రతిఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## వైసిపిలోకి పలువురు చేరిక



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చీకటిమా నిపల్లి, పడమటి వారి పల్లి, గేమే నాయక్ తండా తదితర గ్రామాల్లోని ప్రజలు, మహిళలు 50 మంది వైసిపి నాయకుడు బైకు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కదిరి వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైసిపి లోకి చేరారు. తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఇసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు కొండ మల్లికార్జున, అశోక్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, లింగాల లోకేశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం

నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ రవికు మార్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవంను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, బస్టాండు కూడలిలో మానవ హారం, ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమంలో ఎం. ఈ.వో తిరుపాల్ నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గం అభివృద్ధే నా ప్రథమ కర్తవ్యం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే నా ప్రథమ కర్తవ్యం అని, ఇప్పటికే గత నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యొక్క సహాయ సహకారాలు మరువలేదని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోతుకుంట రోడ్డు దుర్గా నగర్ లో గల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పూజలు నిర్వహించి, తదుపరి ఆసుపత్రి గదలను వారు ప్రారంభించారు. తొలుత పూజలు నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గిరిజ, జిల్లా కోఆర్డినేటర్ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అనంతపురం-పాల్ రవికుమార్, జిల్లా కోఆర్డినేటర్ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ శ్రీ సత్యసాయి జిల్లా- తిపేంద్ర నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేపట్టని అభివృద్ధి పనులను నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టడం గర్వించదగ్గ విషయమని కోట్ల వ్యయముతో నాడు ఈ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించడం ధర్మవరం చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇది ఒక వరం లాగా మారిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా , వైద్య, వసతి తదితర అంశాలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని, ఇప్పటికే రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేయడం శుభపరిణామం అని తెలిపారు. గుడ్ మార్నింగ్ పేరిటన తాను ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అధికారుల ద్వారా, ప్రభుత్వం ద్వారా పరిష్కరిస్తుంటే కొంతమంది ప్రతిపక్షాలు,కొన్ని దినపత్రికలు నాపైన బురద చల్లడం సరి అయిన పద్ధతి కాదని తెలిపారు. తాను కబ్జాలు దందాలు చేస్తున్నట్లు సరియైన ఆధారాలు చూపించినప్పుడే తాను సమాధానము ఇవ్వగలరని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులను ఓర్వలేకనే కొన్ని రాజకీయ పార్టీలు అనవసరమైన ఆరోపణలు విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి నియోజకవర్గంలోని సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకొని వస్తే రాజకీయాలకు అతీతంగా తనవంతుగా తాను సమస్యలు పరిష్కరించే దిశలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి,, భర్త కాచర్ల అంజి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు వేములవాడ జయరాం రెడ్డి, శంషాద్ బేగం, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, కో ఆప్షన్ సభ్యులు షమీం, కరీం,రామకృష్ణ, దుర్గా నగర్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, పట్టణ వైయస్సార్సీపీ నాయకులు, పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, వివిధ విభాగాల అధికారులు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవస్థలను మార్చుకునే వెలుగు చుక్క ఓటు హక్కు

**- ఆర్డీవో రమేష్ రెడ్డి, కమిషనర్ బండి శేషన్న**




**ధర్మవరం, మేజర్ న్యూస్ :** వ్యవస్థనే మార్చుకునే వెలుగు చుక్క ఓటు హక్కు అని, ఓటును సద్వినియోగం చేసుకున్నప్పుడే మంచి పరిపాలన కలుగుతుందని ఆర్డీవో రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా వారు పట్టణంలోని సాయి నగర్లో గల శ్రీ సీతారామయ్య ఇంటర్ కళాశాల విద్యార్థులతో పాటు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సాయి నగర్ నుండి కాలేజీ సర్కిల్ వరకు ఓటు నినాదాలతో మారుమోగుతూ మానవహారాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం ఆర్డీవో మున్సిపల్ కమిషనర్లు మాట్లాడుతూ ఓటు హక్కు యొక్క విలువ, వాటి ప్రయోజనాలు గూర్చి పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఓటు హక్కుతో మంచి సమాజాన్ని మంచి పరిపాలనను కొనసాగించుకునే అవకాశం ఉందని తెలిపారు. నేటి యువతీ యువకులు ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతపై వాటి ప్రయోజనాలపై కుటుంబ సభ్యులతో పాటు ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత మీపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు అర్హులని తెలిపారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఆ ఓటు విలువను వినియోగించుకున్న నాడు ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని తెలిపారు. అర్హులైన ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యము అని తెలిపారు. అదేవిధంగా అర్హులైన ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండుగ రోజు అని తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయమును ఇద్దరు సిటిజన్లను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఏవో కత్తి జున్ కుప్రా, టిపిఓ సాయి ప్రసాద్, శివ ప్రసాద్, ఎంపీడీవో సూపరెంటెంట్ నబి రసూల్, శ్రీ సీతారామయ్య కళాశాల కర్రీస్పాండెంట్ సీతారామయ్య, తహశీల్దార్ సిబ్బంది, మున్సిపల్, సచివాలయ కార్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి



**ధర్మవరం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రైల్వేటేషన్ ఔటర్ నందు సోలాపూర్ అస్సాం ఎక్స్ప్రెస్ క్రింద బుధవారం రాత్రి మూడున్నర గంటల సమయంలో 45-50 సంవత్సరాల వయసు గల వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని ధర్మవరం రైల్వే జి ఆర్ పి పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు స్కై బ్లూ రంగు ఫుల్ హాండ్స్ చొక్కా, బ్లూ కలర్ ఫుల్ డ్రాయర్, పింక్ అండ్ వైట్ కలర్ స్ట్రైట్ లైన్స్ ఉన్న లుంగీ ధరించి ఉన్నాడని తెలిపారు. అనంతరం రైల్వే జి ఆర్ పి ఎస్ ఐ గోపి కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుని యొక్క ఆచూకీ వివరాలు ఎవరికైనా తెలిసిన యెడల సెల్ నెంబర్ 9440627640కు గాని, 9440552808కు గాని, ల్యాండ్ ఫోన్ నెంబర్ 08559-226333 కు సమాచారం అందించాలని తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోట్లూరూ గ్రామంలో పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రత్యేక శిబిరమును నిర్వహించడం జరిగిందని పట్టణములోని ప్రభుత్వ కే. హెచ్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ సర్పంచ్ పిట్ట నరసమ్మ హాజరైనారు. అనంతరం ప్రిన్సిపాల్ తో పాటు సీనియర్ అధ్యాపకులు సెమీవుల్లా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సమాజ సేవ, సేవా దృక్పథం అలవర్చుకుంటూ, పరిసరాల పరిశుభ్రత, ఇతరులకు చేసే సేవ ఎనలేనిదని తెలిపారు. అదేవిధంగా మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని పర్యావరణాన్ని కాపాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఈ దత్తత కార్యక్రమం ఈ నెల 25 నుంచి 31 వ తేదీ వరకు గ్రామములో నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి ఓటర్ల దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కార్యక్రమాలను కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తుకారాం, అశోక్ కుమార్, సురేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్ నాయక్, అధ్యాపకులు భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# రమణ మహర్షి ఆశ్రమంలో ప్రత్యేక యాగాలు

**-భారీ ఎత్తున హాజరైన భక్తులు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో వెలసిన రమణ మహర్షి ఆశ్రమం నందు పౌర్ణమిని పురస్కరించుకొని పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు యాగాలు నిర్వహించారు. రమణ మహర్షి ట్రస్ట్ చైర్మన్ చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. హిందూపురం నుంచి వచ్చిన వేద పండితులచే మహా యాగాలు క్రతువులు నిర్వ హించారు. గోవును ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుమునుపు రమణ మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించి మహర్షి పట్ల తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేద పండితులు శంకర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**రొద్దం, మేజర్ న్యూస్ :** ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రొద్దం మండల కేంద్రం పట్టణములోని ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం వచ్చే గర్భిణీలకు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ రాష్టకార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ గత 15 నెలల నుండి అన్నదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఈ అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, తాడంగిపల్లి లింగన్న, తిరుపాల్ నాయుడు, క్రిష్టప్ప, చోలేమర్రి జయరాం, మాజీ ఎంపీటీసీ చెన్నకేశవులు, ఐ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, ఎం కొత్తపల్లి ఈరప్ప, మోపర్లపల్లి లింగప్ప, సిద్దన్న బాబు, రొద్దకంపల్లి, కదిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటిరియల్ పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మ్యాథ మ్యాటిక్స్ స్టడీ మెటిరియల్‌ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మందలపల్లి గోరంట్ల బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాల, పెడబల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ మెటిరియల్‌ను పంపిణీ చేశారు. హైదరాబాదులో స్థిరాస్తి వ్యాపారంలో స్థిరపడ్డ వానవోలుకు చెందిన గ్రామ నివాసి సోమశేఖర్ దాతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టగా మాజీ సింగల్ విండో అధ్యక్షులు గంపల వెకంటరమణరెడ్డి చేతులమీదుగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల విద్యాదానం గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడే సుమారు రూ. 50వేలు విలువ చేసే స్టడీ మెటిరియల్‌ను అందజేసిన దాత సోమశేఖర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెటిరియల్‌ను మల్లెల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రవిచంద్ర వ్రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయంచద్రారెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డితో పాటు పాఠశాల ప్రదానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ యోగాకు ఎంపికైన విద్యార్థులు



**ధర్మవరం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా నుంచి స్టేట్ యోగ కాంపిటీషన్లో ఎంపిక కావడం తోపాటు నేషనల్ యోగాకు కూడా ఎంపిక కావడం జరిగిందని జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల రమేష్ రెడ్డి, కార్యదర్శి సుబ్బారాయుడు, ఆర్గనైజర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో దిండి గల్లులో జరిగే కేల్ ఇండియా నేషనల్ యోగ కాంపిటీషన్ కార్యక్రమం ఈ నెల 27, 28వ తేదీలలో జరుగుతుందని, శ్రీ సత్యసాయి జిల్లా నుంచి ముదిగుబ్బ గ్రామములో నలుగురు బాలికలు, లేపాక్షి కస్తూరిబా స్కూలు నుంచి నలుగురు బాలికలు, కనగానపల్లి కస్తూరిబా స్కూల్, మోడల్ స్కూల్ నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఏడు మంది బాలికలు నేషనల్ స్థాయికి ఎంపిక శుభ సందర్భంలో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భోజనపు ప్యాకెట్లను బిస్కెట్లను ఆ యోగా విద్యార్థులకు అందజేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : తహసిల్దార్



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకొని ఓటు హక్కును ఒక వజ్రాయుధం అని, ఓటును వినియోగించుకుంటూ ప్రజాస్వా మ్య వ్యవస్థకు పునాదిగా నిలవాలని తహసిల్దార్ నరేంద్ర కుమార్ తెలిపారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భం గా మండల కేంద్రం లోని హై స్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వ హించి బస్టాండ్ ఆవర ణ నందు మానవహా రంగా ఏర్పడి, ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూ టీ తాసిల్దార్ రవి నాయక్, ఇన్చార్జి హెచ్ ఎం రామాంజులు, యాదవ్ వీఆర్వోలు క్రిష్టప్ప, దీపిక, సిబ్బంది రూప, లలిత, తులసి విద్యార్థులు పాల్గొ న్నారు.

## సివిల్ సప్లై డైరెక్టర్‌గా రెండోసారి జగన్మోహన్ యాదవ్ నియామకం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన జగన్మోహన్ యాదవ్ ను రెండవసారి రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియమిస్తూ ఉత్త ర్వులు జారీ చేసినట్లు ఆయన పట్ల తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పక్షపాతి అనడానికి తన నియామకమే నని కొనియాడారు. రెండోసారి సివిల్ సప్లై డైరెక్టర్ గా తనను నియమించిన ముఖ్యమంత్రికి వైసీపీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తునట్లు పేర్కొన్నారు.

## టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణ ద్వారా అనేక ఫలితాలు



పుట్టపర్తి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చేపట్టిన ఇంటిగ్రేటెడ్ శిక్షణ ద్వారా అనేక ఫలితాలు పొందబోతున్నామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో చంద్రబాబునాయుడును మించిన నాయకుడు లేడని, వివిధ యాప్ లను ప్రవేశపెట్టి పార్టీ కార్యకర్తలలో ఉత్సాహం నింపారన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన తెలుగుదేశం పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించే ప్రతి అంశాన్ని క్యాడర్ అందిపుచ్చుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సిబ్బంది మాట్లాడుతూ సాంకేతిక విధానం పార్టీ ప్రతిష్టకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియజేశారు. ఆర్టిఎస్ పార్లమెంటు కొర్డినేటర్ మనోహర్ నాయుడు, పోల్ మేనేజ్మెంట్ పార్లమెంట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, ఐడీటీపీ పార్లమెంటు అధ్యక్షులు రామంజనేయులు తదితరులు కమిటీ సభ్యులకు ట్రైనింగ్ ఇచ్చారు.

## బిసి జయహెూ సభను జయప్రదం చేయండి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీమాబు సాబ్ మిల్లులో మండల కన్వీనర్ రాజశే ఖర్ బాబు ఆధ్వర్యంలో టీడిపి నాయకులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెదేపా జాతీయ అధినేత చంద్రబాబు నాయుడు అదేశాలు మేరకు బిసి జయహెూ సభనిర్వణ లో భాగంగా ఈనెల 27న స్థానిక గీతా మందిరంలో బీసీజయహెూ సభను నిర్వ హించడం జరుగు తుందని తెలిపారు. కార్యక్రమానికి కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా శ్రేణులు బీకే పార్ధ సారధి, సవితమ్మ, నిమ్మల కిష్టప్ప విచ్చేస్తున్నారని, ప్రస్తుత ప్రభుత్వంలో బిసిలకు జరిగిన అన్యాయంను, టిడిపి అధికారలోకి రాగానే చెయబోయే విధివి ధానాలను, ముందుకు సాగేవిధానంపై చర్చిండం జరుగుతుం దన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ మాబుసాబ్, సింగల్ విండో మాజీ అధ్య క్షుడు అంజిన ప్ప, యువ నాయకులు గుత్తాప్రసాద్, గంగులప్ప, రామకృష్ణ, తిరుపాల్, బయన్న, కుమార్ లున్నారు.

## దుప్పి(జింక) మృతి..



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాతస్టేషన్ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన దుప్పి (జింక) మృతవాత పడింది. అటుగా వెళ్తున్న వాహన దారులు గమనించి అటవీశాఖ వారికి సమాచారం చేర వేశారు. అక్కడికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు జింక కళేబరంకు పోస్టు మార్టం నిర్వహించి, కాల్చి వేశారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు భాస్కర్, హరి, వీఆర్వో నీలకంత, సిబ్బంది రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పర్సనల్ పర్యవేక్షణాధికారిగా హరిమోహన్ ఎంపిక



**కదిరి, మేజర్ న్యూస్ :** కడప జోన్ లోని 52 డిపోలు, 9 రీజియన్ స్థాయిలో ఉత్తమ పర్సనల్ పర్యవేక్షణా ధికారిగా హరిమోహన్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెంగల్ రెడ్డి నుండి ప్రశంసపత్రాన్ని శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం నందు రిపబ్లిక్ వేడుకల సందర్భముగా జిల్లా అధికారి మధుసూ దన్ నుండి పొందను న్నారు. పర్సనల్ విభాగం లో ఉద్యోగుల చివరి మొత్తాల పరి ష్కారము, ఆడిట్ పేరా లను డ్రాప్ చేయుట, సకాలములో హెడ్ ఆఫీసు కు సమాచా రము అందించు ట, నె లవారిగా ఉద్యోగులకు ఎప్పటికప్పుడు ఆల స్యం చేయకుండా వార్షికి ఇంక్రిమెంట్స్ వేయుట, సర్క్యులర్ సమాచారమును తెలుగులో అనువం దించి ఉద్యోగులను చైతన్య పరచుట, సామాజిక సేవ అంశములు, తదితర అంశాలలో విశేష ప్రతిభను చూపినం దులకు ఈ అవార్డు దక్కింది. ఈ అవా ర్డును పొందడం పై ఆర్టీసీ అధికారులకు, డిపోఅధికారులకు, ఉద్యోగులకు ధన్యవాదములు తెలిపినారు. ఈ అవార్డు దక్కినందులకు తనపై మరింత భాధ్యత పెరిగినదని, కదిరి డిపో అభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారమునకు విశేష కృషి చేస్తానని తెలిపారు. తనకు అవార్డు కు ఎంపికకారణమైన డిపో మేనేజరు బి.మైనోద్దీన్ ,జిల్లా ప్రజారవాణా అధికారి మధుసూదన్ కు ధన్యవాదములు తెలిపారు.

## జగనన్న కాలనీకి తాగునీటి సౌకర్యం : ఎంపీపీ



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చందుకు పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొర వతో మండల కేంద్రం లో దాదాపు 110 మం ది ఇల్లు లేని నిరుపే దలకు నూతనంగా పట్టాల మంజూరు చేయడమే కాకుండా వారికి సొంతింటి కల నెరవేర్చునకు పక్క గృహాలు కూడా ఎమ్మె ల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పక్క ఇల్లు మంజూరు చేశారు. దాంతో గత కొన్ని సంవత్సరా లుగా మండల కేంద్రం లో నివాసమున్న నిరు పేదలు అద్దెలు చెల్లిం చలేక తీవ్ర ఇబ్బందులు పడేవారు.వీరి కష్టాలను గుర్తించిన ఎమ్మెల్యే దుద్దుకుంట పక్కా ఇల్లు మంజూరు చేసి నిరుపేదల సొంతింటి కల నెరవేర్చ డంతో నిరుపేదల ముఖాల్లో ఆనందం వెల్ల విరిసింది. దాంతో 119 నిరుపేదలు నూతనంగా అన్ని హంగులతో జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకున్నారు. అయితే జగనన్న కాలనీలో మౌలిక సదుపాల సదుపాయాలైన త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు ఏర్పాటుకు ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి ఎంపీపీ నిధుల ద్వారా దాదాపు జగన న్న కాలనీకి త్రాగునీటి కోసం రూ7 లక్షలు నిధులు మంజూరు చేయడంతో జగనన్న కాలనీలో గత నెల క్రితం తాగునీటి బోరు వేయడంతో నీరు కూడా జగనన్న కాలనీకి సరిపడు మీరు పడడంతో కాలనీవా సులు హర్షం వ్యక్తం చేశారు. నూతన బోర్ లో గురువారం దాదా పు రెండు లక్షలు వెచ్చించి మోటర్ ఏర్పాటు చేయడంతో జగనన్న కాలనీలో త్రాగునీటి సమస్య తీరిందని కాలనీవా సులు ఆనంద వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించిన ఎంఎల్ఏ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి, ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డికి, ప్రజా ప్రతినిధులకు, మండల అధికారులకు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునెప్ప, ఆర్డబ్ల్యూఎస్ జేఈ అనిల్, ఎంపీటీసీ పెద్దప్పయ్య, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### జనసేన మండల కన్వీనర్‌ను
## పరామర్శించిన బ్లూ మూన్ చైర్మన్
### – రూ.30 వేల ఆర్థిక సాయం

కదిరి, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజక వర్గంలోని అమడగూరు మండల జనసేన పార్టీ మండల కన్వీనర్ ఆంజనేయులు ఇటీవల తనకల్లు మండలంలోని చీకటిమానిపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని రూయ ఆసుపత్రికి తరలిం చారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు, బ్లూ మూన్విద్యా సంస్థల అధినేత మంచి శివశం కర్, శ్రీనివాసులు, కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ బైరవ ప్రసాద్, చెన్నప్ప రెడ్డి, శంకర తది తరు లు హాస్పిటల్ కు చేరుకొని ఆంజనే యులు ను పరామ ర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలతో పాటు ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు శివ శంకర్ రూ.30 వేల ఆర్థిక సాయం అంద జేసి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. జనసేన పార్టీ నాయకులు కష్టం వచ్చినప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ ఏ సమయం లో అయినా తనను సంప్రదిస్తే తనవంతుగా సహాయ సహకారాలు అందించడానికి ఎల్ల ప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆర్థిక సాయం అందజేసి నందుకు బాధిత కుటుంబ సభ్యులు జనసేన పార్టీ నాయ కులు శివ శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. పరామర్శించిన వారిలో పలువురు జనసేన పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## అన్నను హతమార్చిన తమ్ముడు
### – క్షణకావేశమే సోదరుడి ప్రాణం తీసింది

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్లిరెడ్డిపల్లి పంచా యతీ నడిమి కుంట పల్లిలో బుధవారం రాత్రి సోదరులు గొడవ..వెంకటేష్ తన అన్న అయినటువంటి సంజీవు ( 33) కట్టితో బలంగా కొట్టడంతో సంజీవ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకెళితే.. సోదరుడు సంజీవు సాయంత్రం చేపల వేటకు వెళ్లి తీసుకొచ్చి చేపలు వంట చేయు విషయంలో మరదలికి అన్న సంజీవు చెపు తుండగా తమ్ముడు వెంకటేష్ మద్యం మత్తులో క్షణకావేశ ముతో సంఘటన జరిగినట్లు బంధువులు తెలిపారు. సంఘటన స్థలానికి నల్లచెరువు ఎస్ఐ లింగన్న, కదిరి రూరల్ సిఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి మేనత్త నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.



## అమ్మవార్లను దర్శించుకున్న హిందూపురం వైకాపా ఎంపీ అభ్యర్థి..

రొళ్ల, మేజర్, న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆద్యాత్మిక మహాక్షేత్రమైన రత్నగిరిలో వెలసిన శ్రీ కొల్లాపురి మహాలక్ష్మి , శ్రీ కాళికాంభ కమటేశ్వర స్వామి వార్లను హిందూపురం వైకాపా ఎంపీ అభ్యర్థి జోళదరాశి శాంతమ్మ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ మర్యాదలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో రత్నగిరి సంస్థానపు రాజ వంశీకులు రంగప్పరాజు, రొళ్ళ ఎంపిపి శ్రీమతి కవిత విజయ్ రంగేగౌడు,వైస్ ఎంపీపి నాగరాజు,రత్నగిరి పంచాయతీ సర్పంచ్ చిన్న రంగప్ప, ఎంపీటీసి జగదీశ్ బాబు, ఎంపీటీసీ లింగరాజు, వైకాపా నాయకులు విజయ్ రంగేగౌడు, సిద్ద రామప్ప, పుట్టకామప్ప పాల్గొన్నారు.





# పరిహారం పిసరంతేనా..?

- ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు
- పట్టించుకోని అధికారులు
- గ్రామంలో 342 రహదారి పనులు నిలిపివేత...



బుక్కపట్నం మేజర్ న్యూస్: 342 జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ముదిగుబ్బ నుంచి కోదూరు వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు అధికారులు భూసేకరణ చేపట్టారు. చాలావరకు రహదారి పనులు జరుగుతున్నా బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి వద్ద ఎక్కువగా నివాస గృహాలు రహదారి విస్తరణలో కోల్పోతుండడం సమస్యగా మారింది. విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి సెంటుకు పదివేలు చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లిస్తోంది. ఇదే క్రమంలో నివాస గృహాల వద్ద మిగులు స్థలానికి కూడా అదే పరిహారం ఇవ్వడాన్ని గ్రామస్తులు అంగీకరించడం లేదు. సగటున మూడు సెంట్లు స్థలం కొనుగోలు చేస్తే రెండు సెంట్లు ఇల్లు నిర్మించుకొని మిగిలిన సెంటు స్థలం ఇంటి ఆవరణము కోసం వదిలేశామని అలాంటి భూమికి కూడా పదివేల రూపాయలు ఇవ్వడం ఏంటని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇదే విషయమై దాదాపు రెండు నెలల నుంచి గ్రామస్తులు వివిధ రూపాల్లో ఆందోళన తెలియజేస్తూనే ఉన్నారు. మేం అనుకున్న విధంగా పరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు చేయాలని బుచ్చయ్య గారి పల్లి వద్ద పనులను పూర్తిగా నిలుపుదల చేయించారు.



### ఉన్నతాధికారులకు నివేదిక పంపించాము.

జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి బుచ్చయ్య గారి పల్లి వద్ద ఇల్లు భూములు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించే విషయంలో నివేదికను ఉన్నతాధికారులకు పంపించాము. పైనుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే అందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటాము. ఇందులో మా సొంత నిర్ణయాలు ఏమీ ఉండవు.

**- కరుణాకర్,**
తహసీల్దార్ బుక్కపట్నం

### తక్కువ పరిహారం ఇస్తున్నారు

ఇంటి స్థలానికి అధికారులు చాలా తక్కువ పరిహారం అందిస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న పరిహారం మాకు ఏ పాటికి సరిపోదు. ఏళ్ల తరబడిగా ఉన్న నివాస గృహాలు కోల్పోయి వీధిన పడుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో మా గోల్డ్ వినకుండా అధికారులు నామమాత్రపు పరిహారంతో పనులు చేయాలని చూస్తున్నారు. దీన్ని ఏమాత్రం అంగీకరించబోము. పరిహారం పెంచిన తర్వాతే పనులు చేయనిస్తాం **- రామాంజినమ్మ, బుచ్చయ్య గారిపల్లి**

### పరిహారం పెంచి ఆదుకోండి



ఇళ్లకు ఇంటి స్థలాలకు ప్రభుత్వం ఇస్తున్న పరిహారం ప్రస్తుత పరిస్థితుల్లో ఏమాత్రం సరిపోవడం లేదు. ఉన్న ఇల్లు కోల్పోవడమే కాకుండా ప్రభుత్వం ఇస్తున్న పరిహారంతో మరోచోట ఇల్లు కట్టుకోవడం చాలా ఇబ్బందిగా మారుతుంది. అధికారులు ఆలోచించి ఇస్తున్న పరిహారాన్ని మరికొంచెం పెంచాలని కోరుతున్నాం.

**- నారాయణ,**
బుచ్చయ్య గారి పల్లి నివాసి

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

## నూతన సీఐగా బాధ్యతల స్వీకరణ



శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల సీఐగా వి. శ్రీధర్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. కర్నూల్ లో సి ఐ గావిధులు నిర్వహిస్తున్న వి శ్రీధర్ ను జిల్లా ఎస్పీ డిఎస్పి ఆదేశాల మేరకు శింగనమల పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఇక్కడ సిఐగా విధులు నిర్వహిస్తున్న సిఐ అస్సర్‌భాషను తిరుపతికి బదిలీ చేశారు. మండలంలో ఎలక్షన్ దృష్ట్యా ఎలాంటి గొడవలు గాని మందు గుట్కా మట్కా తదితరుల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### అవినీతి, అక్రమాలలో

## మరో ముగ్గురు రెవిన్యూ సిబ్బందిపై వేటు

### - ఇద్దరు వీఆర్వోలు, ఒకవీఆర్‌వి సస్పెన్షన్..

ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం రెవిన్యూ శాఖకు సంబంధించి జరిగిన అవినీతి అక్రమాలలో మరో ముగ్గురు రెవిన్యూసిబ్బందిపై వేటు పడింది. ఇప్పటికే బత్తలపల్లి తహసీల్దార్ యుగేశ్వరిదేవి సస్పెన్షన్ చేస్తూ గురువారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అక్రమాలపై లోతుగా విచారణ చేసిన అధికారులు ఇద్దరు వీఆర్వోలు, ఒక వీఆర్ పాత్ర ఉందని తేలడంతో వారిని సస్పెండ్ చేసినట్టుతెలిసింది. సస్పెండ్ అయిన వారిలో గొట్లూరు వీఆర్వో నజీర్, పోతుకుంట వీఆర్వో వెంకట్రామిరెడ్డి, కట్టకింద పల్లి వీఆర్‌వి నారాయణస్వామిలు ఉన్నట్టు రెవిన్యూ వర్గాల ద్వారా తెలిసింది. పోతుకుంట వీఆర్వోగా ఉన్నవెంకటరామిరెడ్డి కుణుతూరు ఇన్చార్జ్ ఉంటూ పోతుకుంట, కుణుతూరులో ఇళ్లపట్టాలు, భూపం పిణీ,మ్యూటేషన్లో అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో సస్పెన్షన్ చేసినట్టు తెలిసింది.అదేవిధంగా గొట్లూరు వీఆర్వోగా ఉన్న నజీర్ భారీగా అవకతవకలకు ఫిర్యాదులు రావడంతో ఆయనను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ధర్మవరంరెవిన్యూ వర్గాల ద్వారా తెలిసింది. పోతుకుంట వీఆర్వోగా ఉన్న వెంకటరామిరెడ్డి కుణుతూరు ఇన్చార్జ్గా ఉంటూ పోతుకుంట, కుణుతూరులో ఇళ్లపట్టాలు, భూపం పిణీ,మ్యూటేషన్లో అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో సస్పెన్షన్ చేసినట్టు తెలిసింది. ఈయన రేగాటిపల్లి భూములు విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తూ భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు జిల్లా కలెక్టర్ కె ఫిర్యాదుల అందినట్లు తెలిసింది.ఆదేవిధంగా గొట్లూరు వీఆర్వోగా ఉన్న నజీర్న ధర్మవరం పట్టణఇన్చార్జ్ వీఆర్వోగా కూడా వ్యవహరిస్తూ బారీ అవకతవకలకు పాల్పడినట్టు కలెక్టరేటికు పిర్యాదులు అందడంతో ఆయనకు కూడా సస్పెన్షన్ చేసినట్టు తెలిసింది. వీరికి సహకరించిన కట్టకిందపల్లి వీఆర్‌వి నారాయణ స్వామినికూడా సస్పెన్షన్ చేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ అధికారులంతా కలిసి భారీ స్థాయిలో అవకతవకలకు పాల్పడినట్టు విచారణలో తేలడంతోసస్పెండ్ చేసినట్టుసహకరించిన కట్టకిందపల్లి వీఆర్‌వి నారాయణస్వామినికూడా సస్పెన్షన్ చేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ అధికారులంతా కలిసి భారీ స్థాయిలో అవకతవకలకు పాల్పడినట్టు విచారణలో తేలడంతోసస్పెండ్ చేసినట్టు సమాచారం.ఈ విషయంపై ఆర్డీఓరమేశడ్డిని వివరణ కోరగా సస్పెన్షన్ ఉత్తర్వులు అందాయే కానీ తానుమీటింగ్లో ఉండటం వల్ల వాటిని చదవలేదని పరిశీలించి తెలుపుతానని సమాధానం ఇచ్చారు.

### రైతులకు పథకాలు చేరువ చేసేందుకు

## అధికారులు కృషి చేయాలి..

### - జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి



పుట్టపర్తి మేజర్ న్యూస్: పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు రైతులకు చేరువ చేసేందుకు అధికారులు కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాల యంలో జరిగిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొట్టేళ్ళ , కోళ్ల పెంపకం వంటి వాటిని అభివృద్ధి చేసేందుకు రైతులకు రుణ సౌక ర్యం బ్యాంకుల ద్వారా అందించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావే శాలను సక్రమంగా నిర్వహించుటకు అధికా రులు కృషి చేయాలన్నారు. జిల్లాలో నూత నంగా నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తు న్న వ్యవసాయ గోదాములను త్వరితగతిన పూర్తి చేయాలని, జిల్లాలో డ్రిప్పు మరియు స్ప్రిన్లర్ల పంపిణీని వేగవంతం చేయాలని, సత్య సాయి జిల్లాలో కిషన్ మేళాలను నిర్వహించాలని శాస్త్రవేత్త లకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధ శాఖల పథకాలను సక్రమంగా రైతులకు అందించేం దుకు సరైన ప్రణాళికలతో అధికారులు కృషి చేయాల న్నారు. ఈ క్రాప్ బుకింగ్ ను ఫిబ్రవరి 15 లోపల పూర్తి చేయాలని, కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిం చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు స్థలం ఎంపికకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. నానో యురియో మరియు డిఏపి లాంటి ద్రవ ఎరువుల వాడకం పై రైతులలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి సుబ్బారావు, పట్టు పరిశ్రమ, ఉద్యాన శాఖ, ఏపీఎంఐపీ, విద్యుత్, సహకార, మార్కెటింగ్, బ్యాంకింగ్, పశుసంవర్ధక, ఇరిగేషన్, ప్రకృతి వ్యవసాయం, మార్క్ఫెడ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### లో ఓల్టేజ్ విద్యుత్‌తో
# పంటలు ఎండుతున్నాయంటూ రైతుల రాస్తారోకో

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ప్రస్తుత రబీ సీజన్ లో లక్షలాది రూపాయలు వెచ్చించి వందలాది ఎకరాలలో బోరు బావులు క్రింద సాగు చేసిన పంటలు లో ఓ ల్టేజ్, అప్రకటిత విద్యు త్ కోతలతో దెబ్బతిం టున్నాయంటూ పలు గ్రామాలకు చెందిన రైతులు గురువారం సిపిఐ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బైఠాయించి రస్తారోకో నిర్వహించారు. ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలు చేతికందక నష్టపోయామని, రబీ సీజన్లో లక్షలాది రూపా యలు వెచ్చించి వ్యవ సాయ బోర్ల కింద పంట సాగు చేయగా గత నెల రోజులుగా సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపో వడం, ఉదయం ఒక గంట, రాత్రి సమయం లో ఒక గంట మాత్రమే వ్యవసాయభావులకు విద్యుత్ అందిస్తున్నా రని వాపోయారు. అందులోనూ లోవోల్టేజి కారణంగా ఉపయో గము లేకుండా పోతుం దన్నారు. ప్రభుత్వం రైతాంగ అవసరాల నిమిత్తం రోజు 9 గంట ల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు తెలుపు తున్న ఆచరణలో అమలు కావడం లేద న్నారు. మండల పరిధి లోని ముక్తాపురం పంచాయతీ పరిధి లోగల యాకర్లకుం టపల్లి, నల్లాయకుం టపల్లి, నల్ల చెర్లోపల్లి, ముక్తాపురం ముక్తా పురం తండా తదితర గ్రామాలలో సుమారు 150 మందికి పైగా రైతులు 500 ఎకరా లలో వ్యవసాయ బోర్ల కింద సాగుచేసిన వేరుశనగ,



అనప, టమోటా, కూరగాయ లు పూల తోటలు లో వోల్టేజి, సక్రమంగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో పంటలు ఎండిపోతు న్నాయని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబం ధిత అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేదని వాపోయారు. రైతాం గం నష్టపోకుండా పరిహా ప్రతినిధులు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిచో సిపిఐ ఆధ్వ ర్యంలో ఆందోళన నిర్వహిస్తామని మండ ల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కమల్, కిషోర్, రమణ, సిపిఐ నాయ కులు అమర్నాథ్, ఆ దెప్ప, లింగప్ప వెంకట్ నారాయణ పలువురు రైతులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాలిటెక్నిక్
# కళాశాలలో ప్రాంగణ నియామకాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న ముష్టూర్ సమీపాన ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కేంద్రంగా ప్రాంగణ నియామకాలు చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. అష్రాఫ్ అలీ తెలిపారు. గురువారం రాయల్ ఎన్ ఫీల్డ్ అకాడమీ ఫర్ టెక్నికల్ స్కిల్స్ సంస్థ ఆధ్వర్యంలో నియామకాలు చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. నియామకాలకు 3 వ సంవత్సరం డి.ఈ ఈ ఈ విద్యార్థులు 42 మంది పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచి హాజరైన 42 మంది నియామక పత్రాలు అందుకున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. నియామకానికి విశేష కృషి చేసిన శిక్షణ, ప్రాంగణ నియామకాధికారి ఎస్. అలీహాప్ హుస్సేన్ కు విద్యార్థులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఈ ఈ శాఖాధిపతి వై సురేష్ బాబు మాట్లాడుతూ 100 శాతం విద్యార్థులు నియామకాలకు ఎంపిక కావడం హర్షనీయమని, ఇంతటి విజయానికి కారకులైన అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. గత నెల రోజుల నుంచి విద్యార్థులకు ఆనలెటికల్, స్కిల్స్, అర్థమెటిక్, ఆంగ్ల భాష ప్రావీణ్యత సంబంధిత సబ్జెక్టులో విషయపరిజ్ఞానం సంబంధించి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి నెలకు రూ 17,300



జీతంతో పాటు ఉచిత భోజన, రవాణా సౌకర్యం, వార్షిక బోనస్ అందజేస్తామని రాయల్ ఎన్ ఫీల్డ్ అకాడమీ ఫర్ టెక్నికల్ స్కిల్స్ మొబిలైజేషన్ అధికారి కె. విక్టర్ దేవ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, కళాశాల సిబ్బంది కె. విక్టర్ దేవ్ ను ఘనంగా సత్కరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె. వెంకటేష్ నాయక్ ప్రాంగణ నియామకాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సి. నాగరాణి, అవకాశం కల్పించినందుకు అధ్యాపక బృందం, కళాశాల ప్రిన్సిపల్ కె. అష్రాఫ్ అలీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

### రోడ్డు ప్రమాద
# బాధితుడికి న్యాయం చేయండి

**- దళిత సంఘాల నాయకులు డిమాండ్**

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి వికలాంగుడిగా మారిన మల్లి పల్లి గ్రామానికి చెందిన దళిత కిషోర్ ను యాక్సిడెంట్కు కారణమైన బాధ్యత కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని ప్రమాద బాధితుడు కిషోర్ ఆయన బంధువులు దళిత నాయకులు గురువారం కళ్యాణదుర్గం పట్టణంలో టీ సర్కిల్ కూడలిలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ధర్నాలో భాగంగా మల్లెపల్లి సర్పంచ్ నారాయణ, మాజీ జెడ్పిటిసి కొల్లాపూర్ అప్ప మరియు దళిత సంఘాల నాయకులు నిరసనకు మద్దతు తెలియజేస్తూ గత సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి వికలాంగుడిగా మారిన మల్లెపల్లి దళిత కిషోర్ ను న్యాయం చేయ లేకుండా పోతుందని రోడ్డు ప్రమాదానికి కారకుడైన కాంట్రాక్టర్ ప్రమాద బాధితుడికి చికిత్స నిమిత్తం నష్టపరిహారం చెల్లిస్తానని అప్పటి మాజీ జెడ్పిటిసి కొల్లాపురప్ప తదితర నాయకులతో హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు కనీసం ఆస్పత్రి చికిత్స కర్చులు చెల్లించకపోవడం ఏమిటని కనీస జాగ్రత్తలు తీసుకోవడం బాధాకరమని బాధితులు ఆందోళనకు దిగాల్సి వచ్చిందని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రమాద బాధితునికి న్యాయం చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉందని తదుపరి చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన ఉంటుందని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బాధితుడు వారి బంధువులు తోపాటు మల్లేపల్లి సర్పంచ్ నారాయణ, మాజీ జెడ్పిటిసి కొల్లాపూర్ అప్ప, దళిత సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.



### హోంగార్డు సమస్యను
# ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాదపడుతున్న హోంగార్డు సమస్యను ఎమ్మెల్సీ ఇక్బాల్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కదిరి ప్రాంతంలో హోంగార్డుగా పనిచేస్తున్న నాగార్జున ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో గాయపడటం జరిగింది. ఈ ప్రమాదం కారణంగా ఆయన నడవలేని స్థితిలో ఉండగా తన సమస్యను ఉరవకొండలో జరిగే ఓ



కార్యక్రమానికి ముఖ్యమంత్రి విచ్చేస్తున్నారన్నా సమాచారంతో తన సమస్యను ఆయన దృష్టికి తీసుకొని రావడానికి హోంగార్డు జగదీశ్ ప్రయత్నించడం జరిగింది. అయితే సెక్యూరిటీ కారణంగా ముఖ్యమంత్రి దరికి చేరలేకపోవడంతో ఈ సమస్యను గుర్తించిన పోలీసు ఉన్నతాధికారులు ఎమ్మెల్సీ ఇక్బాల్ దృష్టికి తీసుకొని రాగ ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రికి సమస్యను వివరించారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా సమాచారం.

### 26న నిర్వహించే
# బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

**- సంయుక్త కిశాన్ మోర్చా ట్రేడ్ యూనియన్లు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ఈ నెల 26వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని



సిఐటియు కార్యాలయంలో సమా వేశాన్ని నిర్వహించిన తర్వాత మాట్లా డుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని, కేరళ ప్రభుత్వ తరహాలో విముక్తి చట్టాన్ని తీసుకొని రావాలని వారు తెలిపారు. 50 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించ రాదని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిధులు కేటాయించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కోసం రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, అదేవిధంగా 404 కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ నాలుగు కార్మిక కోడ్లు రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనం 20వేల రూపాయలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కావున రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పుట్టపర్తికి శుక్రవారం ఉదయం 10 గంటలకు చేరుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జే వి రమణ, మారుతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్ కాన్, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, చేనేత జిల్లా నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

### బహుజన రాజ్యాధికార
# సభను జయప్రదం చేయండి

**- బిఎస్పీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలో స్థానిక భంభం స్వామి లేఔట్ సమీపన బహుజన సమాజ్ పార్టీ నూతన కార్యాలయాన్ని (బి.ఎస్.పీ) నాయకులతో కలిసి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన అనగా రేపటి రోజు పట్టణంలో తేరు బజారు వద్ద ఏర్పాటు చేస్తున్న బహుజన రాజ్యాధికార సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కో ఆర్డినే ట్, జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు, బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రాజ్యాధికారాన్ని బహుజనులకు అందించడమే తమ పార్టీ సిద్ధాంతమన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీలు సీ.ఎం గా బహుజనలకు దమ్ము ధైర్యం ఉంటే కేటాయించగలరా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు స్వస్తి పలకాలన్నారు. రెడ్డి, కమ్మ పాలనకు ప్రజలు చరమగీతం పాడి బహుజన సమాజ్ పార్టీని ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉలిగప్ప, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోరాటాలతో మహిళల హక్కులను కాపాడుకుందాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మహిళల పై జరుగుతున్న దాడులు ,వేధింపులను పోరాటాల ద్వారా అరికట్టి హక్కులను కాపాడుకుందాం అని ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో విహెచ్పిఎస్. ఎంఆర్‌పిఎస్.సంయుక్తంగా మహిళా సదస్సు నిర్వహించారు. విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న ముఖ్యఅతిథిగ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సాధికారిత అనేది ఆర్థిక స్థిరత్వంతో మాత్రమే సాధ్యం కాదని, మహిళ హక్కులు కూడా కాపాడుకున్న రోజునే నిజంగా మహిళా సాధికారిత లభిస్తుందన్నారు. ప్రతి మహిళ స్వతంత్రంగా ధైర్యంగా స్వేచ్ఛగా బ్రతికే రోజులు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా వికలాంగుల పట్ల సానుభూతి చూపకుండా వారిలో గల స్వతంత్ర భావాలు, సృజనాత్మకత వెలికితీసి ఆత్మస్థైర్యం పెంచాలని కోరారు. బాధితులకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగ ప్రతి ఒక్కరూ గమనించాలని తెలిపారు. ఎంఆర్పిస్ ఉమ్మడి అనంతపురం జిల్లాల సమన్వయకర్త సామ్రాట్ మధు మాట్లాడుతూ గతంతో పోల్చి చూస్తే మహిళల్లో మంచి చైతన్యం వచ్చిందని, అన్యాయాలను ప్రతిఘటించే శక్తి వారిలో ఉందన్నారు.. కాగా వారు మరింత సంఘటితంగా ఎదగాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా మహిలా కమిటీలు వేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ మహిళ అధ్యక్షురాలు జయమ్మ హుస్సేన్ బి జయమ్మ లక్ష్మీదేవి తాడిపత్రి లక్ష్మీదేవి తులసి కళామండలి మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి ఈశ్వరమ్మ అక్కమ్మ నజ్మా నిషార్ అహ్మద్ విహెచ్ పేస్ ఎంఆర్పిఎస్ నాయకులు స్వరప్పా జానకిరామ్ వరాలమ్మ ఆంజనేయులు సిద్ధప్ప జగన్నాథ్ వాసుదేవ్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి..

### – ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్న రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి జాన్సన్ బాబు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో పత్రిక విలేకరుల సమావేశంలో వి జాన్సన్ బాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల్లో సంక్రాంతి సెలవులు అనంతరం విద్యార్థులు పూర్తి ఫీజు చెల్లిస్తేనే విద్యాసంస్థల్లోకి అనుమతిస్తాం లేదంటే బయట ఉండండి అని విద్యార్థులను మానసికంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొందరు విద్యార్థులు మానసికంగా లోనై ఆత్మహత్యలుకు పాల్పడానికి ప్రధానం గా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యలే కారణమన్నారు. విద్యను ఒక దోపిడీ లాగా ఒక వ్యాపారం లాగా ఫీజులు వసూలు చేస్తున్నార ని, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఫీజుల కోసం ఇబ్బందులకు గురి చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర అధ్యక్షులు ఉమా మహేష్, నాయకులు మంజునాథ్, హరికృష్ణ, విశ్వనాథ్, హరీష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఇంజనీర్‌ను దుర్భాషలాడిన డిఈపై చర్యలు తీసుకోవాలి : ఆర్ఈఎఫ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జలవనరుల శాఖలో పనిచేస్తున్న దళిత ఇంజనీర్ మూర్తిని ఆగ్రకుల అహంకారంతో దూషించిన హెచ్ఎల్ సి డిఈ విశ్వనాథ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్ రామచంద్ర డిమాండ్ చేశారు. గురువారం ఆర్ ఈ ఎఫ్ నాయకులు జలవనుల శాఖ కార్యాలయానికి వెళ్లి ఆ కార్యాలయ అధికారితో మాట్లాడారు. అగ్రకుల దృహంకారంతో సభ్య సమాజం తొలగించుకునే విధంగా ప్రవర్తించిన విశ్వనాథరెడ్డి లాంటి వారిని తీవ్రంగా శిక్షించాలని, సమాజానికి గుణపాఠం కావాలి లేని పక్షంలో దళిత బడుగు బలహీన వర్గాలను ఏకమై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వలగొండ్ల శ్రీనివాసులు, జిల్లా గౌరవాధ్యక్షుడు కోటిమల్లిసు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుట్లూరు సుధాకర్, వంక రాజు కల గోవిందు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ గోవిందు, రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, భాష, గంగయ్య ,సూర్యనారాయణ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి అధికారంలోకి వస్తే ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరించేలా చూడాలని టిడిపి అనంతపురం పార్లమెంటు అధ్యక్షులు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులను ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ కోరారు. ఏసుప్రభు రద్దు చేసిన సంక్షేమ పథకాల వివరాలను వినతి పత్రం ద్వారా కాల్వ శ్రీనివాసులకు ఆయన అందజేశారు. గతంలో దళిత విద్యార్థులకు అంబేద్కర్ విదేశీ విద్యాధీన ఉండేదని, ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం గా మార్చి అంబేద్కర్ ను అవమానించింది అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీంను రద్దుచేసి పేద దళిత విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యను దూరం చేసిందని మండిపడ్డారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న 24 సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితులకు అన్యాయం చేసిందని మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి వస్తే దళితులకు సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధికి చేయుత ఇవ్వాలని కోరారు.

# దొన్నికోట అగ్రికల్చర్ అధికారిపై విచారణ ఏదీ?

నల్లమాడ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక సచి వాలయ వ్యవస్థలో భాగంగా ప్రతి రైతుకు వ్యవసాయ సలహాలు సూచనలు అందించి పంట నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి వారికి చేదోడు వాదో డిగా ఉంటుందని ప్రభుత్వం ప్రారంభిం చింది. అందులో పని చేసే కొంతమంది అగ్రిక ల్చర్ అసిస్టెంట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనలను పక్కన పెట్టి తన సొంత ప్రయోజనాల కోసం ధనార్జ నే లక్ష్యంగా పనిచేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్న తీసుకొస్తున్నట్లు ఆరోపణలు కో కొల్లలు. అందులో భాగంగానే మండలంలోని దొన్ని కోట పంచాయతీలో అగ్రికల్చర్ అసిస్టెంట్ లోకేష్ నాయక్ పై ఆ గ్రామ రైతులు పంట నమోదు కార్యక్రమం లో అవకతవకలకు పాల్పడ్డాడని, ఉన్న తాధికారులకు ఫిర్యా దు చేయడం జరిగింది. అయితే అప్పట్లో సంబంధిత అధికా రులు దొన్ని కోట పంచాయతీలో పంట నమోదు పొలాలను పరిశీలించి అప్పట్లో అవకతవకలకు పాల్ప డ్డాడని అధికారుల వద్ద అగ్రికల్చర్ అసిస్టెంట్ ఒప్పుకోవ డంతోపాటు రాతపూ ర్వకంగా ఉన్నతాధికా రులకు తన తప్పును ఒప్పుకొని క్షమించా లని ఒప్పుకోవడం జరిగింది. ఈ విషయాన్ని అప్పట్లో సూర్య దినపత్రిక వేలుగులోకి తీసుకు రావడం జరిగింది. అయితే అప్పటినుంచి ఇప్పటివరకు విచార ణలో ఉన్నతాధి కారులు చర్యలు లో భాగంగా అగ్రికల్చర్ కు సోకాజ్ నోటీసులు రావడం, జరిగిన తప్పును ఒప్పుకోవ డమే కాకుండా అధికారులను తప్పు దోవ పట్టించే విధంగా కొంతమంది మంది మార్బలాలను ఉపయోగించుకుని తన తప్పు లేదని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అవినీతికి పాల్పడి అర్హులైన రైతులకు అన్యాయం చేయడం సబబేనాన్ని గ్రామస్తుల ప్రశ్నిస్తున్నా రు. ఏది ఏమైనా తప్పు చేసిన వారిని వదిలే స్తారన్న సందే హాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా వారం లోపు అగ్రికల్చర్ అసిస్టెంట్ లోకేషన్ తప్పు చేసిన దానిపై వివరణ ఇవ్వా లని నోటీస్ ఇవ్వడం జరిగిందని అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇచ్చే సమా ధానంపై అధికారుల చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇది ఇలా ఉండగా తన రాజకీయ పలుకుబడి ముందు ఎన్ని పత్రిక లలో ఎన్ని వార్తలు వచ్చిన తనను ఏమి చేసుకోలేరని ప్రజల మధ్య అధికారి పేర్కొనడం విడ్డూరంగా ఉంది.

# డిఈపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రెండు రోజుల క్రితం హెచ్ఎల్సి ఆఫీస్‌లో ఏఈగా విధులు నిర్వహిస్తున్న దళిత రామచంద్ర మూర్తి పై ఆఫీసులో కులం పేరుతో దుర్భాషలాడిన డి ఈ విశ్వనాథ్ రెడ్డి పై బాధితుని ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పోలీస్ అధికారుల దృష్టికి గురువారం తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదు పై వెంటనే కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారని సభ్యులు తెలిపారు. బాధితునికి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ తరపున భరోసా కల్పిస్తూ అన్ని రకాల అండగా ఉంటామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి, ఎస్సీ ఎస్టీ ఫోరం జిల్లా అధ్యక్షులు మీను గ రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు మరురు వంశీకృష్ణ, చెన్నంపల్లి రాము హనుమంతు, బాధితుడు పాల్గొన్నారు.



# మాదిగల ఆత్మీయ కలయికను విజయవంతం చేయండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
ఉమ్మడి అనంతపురం జిల్లా మాదిగల ఆత్మీయ కలయిక ఫిబ్రవరి 11న అనంతపురం రూరల్ మండలం సోమల దొడ్డి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని అంబేద్కర్ విగ్రహా నికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి అనంతరం మాదిగల ఆత్మీయ కలక కరపత్రాలు విడుదల చేశారు. ఆత్మీయ కలయిక కు పెద్ద ఎత్తున వచ్చి మాదిగల సత్తాను చాటుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు హనుమంతు, ఆర్ వి ఎఫ్ రామచంద్ర, చిన్న పెద్దన్న, ఎస్ కే యు తిరుపాలు,రాచేపల్లి రామాంజనేయులు, యు.రమణ, కణంపల్లి ఓబులేసు, బండారు కుల్లయప్ప, చిన్న ఓబులేసు, మంత్రి సుదర్శన్ వెంకటాపురం చంద్ర,రాళ్లపల్లి చంద్రశేఖర్, తూముచెర్ల సాకే నరసింహులు, నర్సంపల్లి లింగమయ్య, రాప్తాడు బాల నాగేంద్ర,మరూరూ నరేష్,. పాలచర్ల ముత్యాలు, మందల పకీరప్ప. సాకే ప్రకాష్ ,సంజీవులు, రామకృష్ణ. భోజరాజు,మరోరు కృష్ణవంశీ,తదితరులు పాల్గొన్నారు.

# 29న వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సుకు తరలిరండి

### – ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల పిలుపు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈ నెల 29న విజయవాడలో జరిగే వాయిస్ ఆఫ్ ఇండియా సదస్సుకు జిల్లా వ్యాప్తంగా యువత తరలివచ్చి జయప్రదం చేయాలని ఏ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో సదస్సు వాల్ పోస్టర్లను వారు. ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేఖ విధానాలను యువతకు వివరించి యువతను చైతన్యం చేసి,కేంద్రంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి, విద్య, వైద్యం, ఉపాధి హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధమై హక్కులను కాపాడుకోవడం కోసం వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుల్లాయి స్వామి, ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి మోహన్ కృష్ణ, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనుంజయ్ , నగర ఆఫీస్ బేరర్స్ శ్రీకాంత్,షకీల్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఉమా మహేష్,వంశి,మంజు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో సద్దికూర గొడవ.!

**- కేంద్రంలోనే కార్యకర్త,ఆయా మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం**

**- తిట్ల పురాణం వీడియో హల్ చల్..**

**- ఉన్నతాధికారులు ఆరా.. నోటీసులు జారీ**

నల్లచెరువు, మేజర్ న్యూస్ : చిన్నారులకు ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వారిపై ఉంది. ఓనమాలు నేర్పి క్రమశిక్షణతో విద్యను అందించాల్సిన అంగన్వాడీ కార్యకర్త విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ చిన్నారులు ఉన్నారని విషయాన్ని మర్చిపోయి కేంద్రం లోని తీవ్రస్థాయిలో తిట్ల పురాణం నల్లచె రువు మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి అంగన్వాడి కేంద్రంలో చోటుచేసు కుంది. కార్యకర్త, ఆయాల మధ్య తిట్ల పురాణం వీడియో హల్చల్ కావడంతో వారిపై నేటిజెన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలులో భాగంగా చిన్నపిల్లలకి పౌస్టికరమైన ఆహారం అందించాలన్న సంక ల్పంతో అంగన్వాడి కేంద్రలని నడుపుతు న్నారు. పిల్లలకివడ్డించే భోజన మెనూ సరిగా లేదంటూ ఒకరు వాదిస్తుంటే.. చద్ది కూర, గ్యాస్ బిల్లు, నిర్వహణ పై వారి భాషతీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ వీడి యో చక్కర్లు కొడుతూ సంబంధిత పై అధికా రులకి చేరడంతో ఇరువురికి నోటిసులు జారీ చేశారు. నాలుగు రోజులు వివరణ ఇవ్వాలని నోటీసులో ఉన్నట్లు సమాచారం. ఏమైనా అంగన్వాడి కేంద్రంలో చోటు చేసుకున్న ఈ సంఘటనను చూసి మండల ప్రజలు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు పౌస్టికాహారం అందించాల్సిన అంగన్వాడి కార్యకర్త, ఆయాలు ఒకరిపై ఒకరు దూషణ చేసుకోవడం శోచ నీయం.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గురువారం రామగిరి మండల పర్యటనలో భాగంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమది ఓబులేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు భద్రత చంద్రన్నతోనే సాధ్యం - టిడిపి నాయకులు




కుందుర్పి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులకు అండ మహిళలకు భద్రత కావాలంటే నారా చంద్రబాబుతోనే సాధ్యమవుతుం దని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతురాయ చౌదరి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు షూరి టీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని జానంపల్లి, మందలపల్లి గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర నాయకుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకులు మారుతి చౌదరి, ఉన్నం వరలక్ష్మిలు పాల్గొన్నారు. ఇల్లు ఇల్లు తిరుగుతూ చీరలు పంచిన నాయకులు ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలన్న, మహిళలకు భద్రత కల్పించాలన్న, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రన్న ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ కర్తనపర్తి రామాంజనేయులు, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున, తెలుగుయువత జిల్లా నాయకులు రామ్మూర్తి నాయుడు, మాజీ కోఆప్షన్ తాహిర్ భాష, బులేసు, చిరంజీవి, లోకేష్, చిట్టి హనుమంతరాయుడు, భీమప్ప, మంజు, నాగరాజు, బొజ్జప్ప, ఈరన్న, పెద్దనాగేంద్ర, నరసన్న, మర్రిస్వామి, జానంపల్లి రామకృష్ణ, పెద్దపయ్య, అంపలయ్య, కుందుర్పయ్య, గొంచికార ఆంజనేయులు, కుంటీ ఈరన్న, గంగప్ప, శీనప్ప, తిప్పేస్వామి, బీమప్ప, రమేష్, నాగేంద్ర, గురుస్వామి, సంజీవప్ప, మహిళలు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపిలోకి చేరిన బెలుగుప్ప కురుబలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గంలో బెలుగుప్ప గ్రామానికికి చెందిన 25మంది కురుబ కుటుంబాలు అనంతపురంలోని పయ్యావుల కేశవ్ స్వగృహంలో పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి పార్టీలోకి చేరడం జరిగింది. చేరిన వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. టిడిపిలోకి చేరిన కురుబ కులస్తులు ఎస్ నాగరాజు, ఈ ఈశ్వరప్ప, పాండురంగ, బి కల్లప్ప, టి రామాంజినేయులు, టి యోగానంద, ఎస్ ఈశ్వరప్ప, బి చెన్నకేశవ, బి మంజునాథ్, కె సురేష్, బి వన్నూరు స్వామి, బి హరీష్, యు మహేష్, బి రామాంజినేయులు, బి రామాంజినేయులు, బి నాగరాజు, దిలీప్, సునీల్, బి రవి, బి మల్లేష్, బి హనుమంతు, వి రామాంజి తదితర కుటుంబాలు టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాజహంస శ్రీనివాసులు అనంతపురం పార్లమెంట్ ఎంపీ టికెట్ ఇవ్వాలని పయ్యావుల శ్రీనివాసులుకు మెమోరాండం అందజేశారు. పార్టీలోకి చేరినవారు మాట్లాడుతూ పయ్యావుల కేశవ్ తోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందుతుందని, కేశవ్ తనసొంత భూమినే ప్రజలకు ఇంటి పట్టాలుగా పంచారని పయ్యావుల కుటుంబాన్ని నమ్మితే ఎంతవరకైనా సాయం చేస్తారన్నారనీ ఇంకా గ్రామంలో చాలా మంది టిడిపి పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# వైకాపా అభ్యర్థులను ఆదరించండి

**- నియోజకవర్గ పరిశీలకులు అశోక్ బాబు**



మడకశిర మేజర్ న్యూస్ : పార్టీఅధినేత ,వ్యవస్థాపకుడు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించిన (అభ్యర్థి) ఈరలక్కప్ప ను, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ లను కుటుంబ సభ్యుల మాదిరిగా భావించి ఆదరించి అందలం ఎక్కించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్ బాబు కార్యకర్తల కు పిలుపు నిచ్చారు. ఈరలకప్పను ఇన్చార్జిగా ఎంపిక చేసిన తర్వాత తొలి తాలూకా విశృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోకల అశోక్ బాబు మాట్లాడుతూ ఈర లక్కప్ప మంచితనం, నిబద్ధతను చూసి సామాన్యు డికిసైతం వైకాపాలో అత్యున్నత పదవులు అందిస్తారు అన్న సంకేతాన్ని ఇస్తూ నియోజకవర్గ ఇన్చార్జిగా అతని ఎంపిక చేయడం పట్ల మీరందరూ స్వాగతించి అతని గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గం ఇంచార్జ ఈర లక్కప్ప మాట్లాడుతూ పేదవాడి నీ అయిన నన్ను ముఖ్యమంత్రి జగన్మోహన్ , మంత్రి పెద్దరెడ్డి రామచం ద్రారెడ్డి ఇన్చార్జిగా నియమిం చడం జరిగిందని అందరూ గుర్తెరిగి కుటుంబ సభ్యుడిగా భావించి నాకు సహకరించి నా విజయానికి తోడ్పాటు అందివ్వాలని కోరారు. మీ అందరి వాడుగా ఉంటూ మీ వెన్నంటే ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి శాంతమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల ఆశయ సాధన కోసం నిరంతరం తపించే వ్యక్తిని మరో మారు అతన్ని ముఖ్యమంత్రిగా చేయడానికి కృషి చేయాలని అదే విధంగా పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అఖండ మెజార్టీతో గెలిపించడానికి మీరందరూ కృషి చేయాలని ఆమె కోరారు. అధిష్టానం ఆదేశించి ప్రజల మధ్యకు పంపిన అభ్యర్థుల గురించి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి ప్రస్థావిస్తూ మాట్లాడుతూ ఈరల కప్ప సామాన్యుడికి సైతం అందుబాటు లో ఉంటూ ప్రజల అవసరాల కోసం కార్యాల యాలకు వెళ్లి సేవలు అందిస్తూ మంచి వ్యక్తిగా గుర్తింపు పొందాడని అలాంటి వ్యక్తి పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తించి నియోజకవర్గనికి ఇన్చార్జిగా నియమించడం హర్షించదగ్గ విషయం అన్నారు.గతంలో పోరాటం చేసి వైకాపా ఎమ్మెల్యే తిప్పేస్వామిని గెలిపిస్తే ఇక్కడ పరిస్థితి కొంత భిన్నంగా మారడంతో పార్టీ కార్యకర్తలకు నష్టం జరిగిన విషయం విధితమే కానీ గతం తవ్వకండి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రెండోసారి జగన్ మోహన్ రెడ్డినీ ముఖ్య మంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.పేదవాడికి నష్టం జరగకూడదంటే ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగా లంటే మరో మారు వైకాపా పార్టీని విజయ కే తనం వైపు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందంటూ ఆయన మరోసారి గుర్తు చేశారు. భవిష్యత్తులో మడకశిర అభివృద్ధిలో ఎంపీ అభ్యర్థి శాంతమ్మ ,ఈరలక్కప్ప ఇద్దరు కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని కూడా కోరారు. స్థానిక ఆదినేతలు గోవర్ధన్ రెడ్డి ,రంగే గౌడ్ , శివ కుమార్ తదితరులు మాట్లాడుతూ గతం ఎంతో వెంటాడు తున్నప్పటికీ భవిష్యత్తు దృష్ట్యా మనందరం సమైక్యంగా కలిసి పనిచేయా లని పేర్కొన్నారు. గతంలో ఎన్నో పోరాటాలు చేసి ఎమ్మెల్యేను గెలిపించుకున్నామని అదేవిధంగానే ఈ బారి ఈర లక్కప్పను గెలిపించు కోవాలని వారు పిలుపునిచ్చారు . ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని గూర్చి ప్రతి గ్రామంలో ప్రతి ఇంట వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా ప్రతి కార్యకర్త నేతలు అడుగులు వేయాలని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సామాన్యుని సైతం అందలమెక్కించడానికి తీసుకున్న నిర్ణయం పట్ల ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేసే రాష్ట్రంలోనే పేదవాడికి పట్టం కట్టే శక్తి మడకశిర ప్రజలకు ఉందని నిరూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు ఐదు మండలాల నుండి కార్యకర్తలని నేతలను సేకరించడంలో విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి మాజీ మంత్రి నర్సే గౌడ్, రాష్ట కుంచిటిగ ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ పర్సన్ నళిని,జడ్పిటిసిభూతరాజు,ఎంపీపీ విజయ రంగే గౌడ్, గుడిబండ సర్పంచు, వైకాపా సీనియర్ నాయకులు జిబి కరుణాకర్ గౌడు, కామరాజు,కన్వీనర్ పుట్టకమప్ప,సర్పంచులు ఎంపీటీసీలు కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలల బీమా చెక్కుల పంపిణీ..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో ని వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ముగ్గురు విద్యార్థుల తల్లులకు బాలల బీమా పథకం కింద ఒక్కొక్కరికి రూ. 25,000 చొప్పున జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి వరప్రసాద్ రావు గురువారం తన చాంబర్లో అందజేశారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి జి. కిరణ్, చెన్నై కొత్తపల్లి మండలం బసంపల్లి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి సీ. శ్రీధర్ ప్రమాదవశాత్తు నీటి మునిగి మృతి చెందారు. బుక్కరాయసముద్రం మండలం పాము రాయి గ్రామంలో ఐదవ తరగతి విద్యార్థి చరణ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ ముగ్గురు విద్యార్థుల తల్లులకు బాలల బీమా పథకం కింద మంజూరైన ఒక్కొక్కరికి రూ. 25,000 రూపాయలు చొప్పున అందజేసినట్లు ఏపీసి తెలిపారు.



## వైయస్సార్ రైతు విజయ సంకల్ప పాదయాత్రలో పాల్గొన్న జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్

కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా, కొత్త చెరువు మండలం, బండ్లపల్లి గ్రామంలో పుట్టపర్తి శాసన సభ సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వై.యస్.ఆర్ రైతు విజయ సంకల్ప పాదయాత్రలో ఉమ్మడి అనంతపురము జల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలుస్తూ రైతులకు వ్యవసాయం దండగ కాదు పండుగ అని నిరూపించి, రైతన్నలు అండగా సచివాలయ పరిధిలో ఆర్.బి.కె లను ఏర్పాటు చేసి రైతులకు విత్తనం నుండి విక్రయం వరకు అన్ని సేవలను అందిస్తూ మన రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన నాయకులు శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్.పి.టి.సి, యం.పి.పి, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల కన్వీనర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.





## ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం జగన్ విఫలం

### – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సీఎం జగన్ అనంతపురం జిల్లా పర్యటనలో గత రెండుసార్లు ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాల అమలులో విఫలం చెందారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆపార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి,మల్లికార్జునతో కలసి గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. జగదీష్ మాట్లాడుతూ సీఎం జగన్ పర్యటనలకు ప్రజా ధనాన్ని విపరీతంగా ఖర్చు చేస్తున్నారే గాని ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇటీవల దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్థంతి నేపథ్యంలో కళ్యాణదుర్గం బహిరంగ సభలో ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చక ముందే మంగళ వారం ఉరవకొండలో మరోసారి వాగ్దానాల వర్షం కురిపించాడని దుయ్యబట్టారు.బిటిపి ప్రాజెక్టు నిర్వాసితులకు 208 కోట్ల రూపాయల పరిహారం ఇస్తామని సాక్షాత్తు సీఎం జగన్ కళ్యాణ దుర్గం బహిరంగ సభలో ప్రకటించినా కేవలం రూ.70 కోట్లు మంజూరయ్యాయని కొందరు, మరికొందరు 24 కోట్లు వచ్చాయని చెబుతున్నారేగాని ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో పరిహారం అందిన దాఖలాలు లేవని ఏకరువు పెట్టారు. ఆ క్రమంలోనే నాయీ బ్రాహ్మణులు, శాలివాహనులు ఇతర వెనుకబడిన కులాలకు కమ్యూనిటీ హాల్లు నిర్మిస్తామని బహిరంగ సభలో హామీ ఇచ్చి ఇప్పటి ఒక్క ఇటుక పెట్టిన పాపాన పోలేదన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో సీఎం జగన్ తన బూటకపు హామీలతో మరోసారి ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నాడని ప్రజలందరూ యోచించాలని కోరారు. సీఎం జగన్ కు చిత్త శుద్ధి ఉంటే వెంటనే తనహామీలు అమలుచేసి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి మాసంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైతే ఏ ఒక్క పని జరగదని అన్నీ తెలిసిన సీఎం జగన్ ప్రజలను వంచించెందుకే తప్పుడు వాగ్దానాలు చేస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. ప్రతి పక్ష పార్టీలన్నీ ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామని అలాంటి పార్టీలు తమతో కలసి రావాలని జగదీష్ పిలుపునిచ్చారు. జాఫర్ మట్లాడుతూ సీఎం జగన్ రెడ్డి ప్రజా స్వామిక వాది అంటూ ఉరవకొండ సభలో ఆపార్టీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమన్నారు. సీపీఐ, టిడిపి, జనసేన పార్టీలవైపు మొగ్గు చూపుతున్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించకుండా కేవలం వైసీపీ అనుయాయులకు పథకాలు మంజూరు చేస్తున్నారని ఎవడబ్బ సొమ్మని ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగున్నరేళ్ళలో సీఎం జగన్ 12 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని జాఫర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు,నారాయణ స్వామి, రాజేష్ గౌడ్, సంతోష్ కుమార్, కుల్లాయ్ స్వామి,రమణయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



అంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని వడియం పేట సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గుత్తి పట్టణము కు చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి అనంతపురంలో పనులు ముగించుకుని తిరిగి గుత్తికి వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాబు షూరిటీ– భవిష్యత్తు గ్యారంటీ

### – రాష్ట్ర అభివృద్ధికి చంద్రన్న అవసరం –జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని నందలపాడు 33 వ వార్డులో సన్యాసి మఠం, నందు నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమ%శీ% గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ కౌన్సెలర్స్ వార్డులో పర్యటించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోను ప్రజల కు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రన్న ఎంతో అవసరం ఉందని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, జెసి అభిమానులు, పాల్గొన్నారు.



# అగ్నిమాపక శాఖ రాష్ట్ర సంచాలకులకు ప్రెసిడెంట్ ఫైర్ సర్వీస్ మెరిటోరియస్ మెడల్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** విజయవాడ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న రాష్ట్ర అగ్నిమాపక శాఖ సంచాలకులు పెనికలపాటి వెంకట రమణకు అందించిన ఉత్తమ సేవకులకు కేంద్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సంధార్భాన్ని పురస్కరించుకుని "ప్రెసిడెంట్ ఫైర్ సర్వీస్ మెరిటోరియస్ మెడల్" ను ప్రధానం చేయనున్నట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వి శ్రీనివాస్ రెడ్డి గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. అయితే పెనికలపాటి వెంకట రమణ సొంత ఊరు సత్య సాయి జిల్లా తాడిమర్రి మండలం, మోదుకుల కుంట గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు, ఈయన ప్రాథమిక విద్య మోదుకులకుంట, హై స్కూల్ విద్య తాడిమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇంటర్ మీడియట్ అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ అనంతపురం ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో పూర్తి చేశారు. ఎమ్మెస్సీ హైదరాబాద్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో, ఎల్.ఎల్. బి హైదరాబాద్ నిజాం కళాశాలలో పూర్తి చేశారు. ఉద్యోగ సాధనలో మొదటి ప్రయత్నం లోనే 1998 గ్రూప్-1 లో విజయం సాధించి జిల్లా అగ్నిమాపక అధికారిగా, విజయవాడ, విశాఖ పట్నం, హైదరబాద్ లో పనిచేశారు, నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ నాగ్ పూర్ లో అడ్వాన్సుడ్ డిప్లమో ఇన్ ఫైర్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. బి ఎ సెట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ యూకే లో పూర్తి చేశారు. అర్బన్ సర్చ్, రిసోర్స్ ట్రైనింగ్ యూకే లో పూర్తి చేశారు. హైడ్రోలిక్ ప్లాట్ఫారం ట్రైనింగ్ ఫిన్లాండ్ దేశంలో పూర్తి చేశారు. 2008 లో ప్రాంతీయ అగ్నిమాపక అధికారిగా పదోన్నతి పొందారు. అనంతరం 2013 లో అదనపు సంచలకులుగా పదోన్నతి పొందారు. కొంత కాలం పాటు హైదరాబాదు నగరపాలక సంస్థలో విధులు నిర్వహించారు. ఆ తరువాత 2020 నుండీ రాష్ట్ర సంచలకులుగా విధులు నిర్వహిస్తున్నారు. కన్ఫామ్డ్ ఐఏఎస్ కు అర్హత సాదించిన దేశంలోనే మొదటి అగ్నిమాపక అధికారి, పెనికలపాటి వెంకట రమణకు రాష్ట్రపతి పురస్కారానికి ఎంపికైన నేపథ్యంలో జిల్లా అగ్నిమాపక సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారి వి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# మహిళా హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదాం..



శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ సమావేశ మందిరం లో జరిగిన మహిళ సదస్సులో మాదిగ మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో ఏదో ఒక మూలన మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు వరకట్న వేధింపులు, మానభంగాలు, అవమానాలు మానభంగాలు హత్యలు జరుగుతూనే ఉన్నాయని పేరుకు మాత్రమే నిర్భయ చట్టం, దిశ చట్టం, అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ ఎక్కడ మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రసంగాలలో మాత్రమే నేతలు మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తామని చెపుతున్నారే తప్ప క్షేత్రస్థాయిలో అది జరగడం లేదని, ఇలాగే ఉంటే మహిళలు భవిష్యత్తులో చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందని వాటన్నిటిని ఎదుర్కొనే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని ఉద్యమాలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి పిలుపునిచ్చారు. ఆమెతో పాటు విహెచ్పి ఎస్ మహిళా అధ్యక్షురాలు జయమ్మ, ఉపాధ్యక్షురాలు హుస్సేన్ బి, మహిళా నాయకురాలు, ఇప్పేరు లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ తురకపల్లి జయమ్మ, వరాలమ్మ అక్కమ్మ, వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నలు పాల్గొని మహిళలకు జరుతున్న అంశాలపట్ల మాట్లాడారు. అనంతరం అనంతపురం ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త సామ్రాట్ కె.బి మధు మాదిగ ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాడులు దౌర్జన్యాలపట్ల తీవ్రంగా ఖండిస్తూ కుటుంబ కలహాలు, భార్య భర్తల వ్యవహారాలు, గృహహింశ, వరకట్న వేధింపులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల వేధింపులు, తోటి కార్మికులతో వివక్ష, వ్యవసాయా కార్మికుల శ్రమందోపిడి,¯ వాటల్లు, దుకాణాలు, రవణా సమస్యలు, ప్రేమ వ్యవహాలలో నమ్మిచి మోసం చేస్తూ హింసిస్తూ వేధింపులు, కులాంతర వివాహాలపట్ల హత్యలు, తదితర అంశాలపట్ల మహిళలు జాగ్రత్తగా మసలుకోవాలని, లేకుంటే గోతి కాడ గుంట నక్కలా నమ్మించి మోసం చేసి వంచించి కలహాలు కొట్లాటలతో వీధినపడేసి వెళ్లిపోయేటువంటి ద్రోహుల నుండి ప్రభుత్వాలు, అధికారులు వెంటనే స్పందించి చట్టంద్వారా కఠినంగా శిక్షించాలని అలాగే మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ, మహిళలు సభలు సమ్మవేశాల ద్వారా చైతన్య వంతులు అయి గ్రామ మండల కమిటీలు వేసుకొని చట్టాలను అవగాహన చేసుకొని ఎదిరించే మనస్తత్వం అలవారచుకొని మహిళా శక్తిగా ఎదగాలని సామ్రాట్ మధు మాదిగ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకుల కుంటరామాంజనేయులు, ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు నజ్జిమా నిస్సార్ అహ్మద్, విహెచ్పిఎస్ సత్య సాయి జిల్లా అధ్యక్షులు సూరప్ప, అనంతపురం జిల్లా అధ్యక్షులు జానకిరామ్, సిద్దప్ప, శ్రీరాములు, ఆంజనేయులు, జగన్నాథ్, వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.